జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు


9440231967, 7989694528

రంగారెడ్డి | సోమవారం 13 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# కమలంలో వినిపించని సౌండ్





- ఏపీ బీజేపీలో ఏ స్వరాలూ? వినిపించడం లేదు ఎందుకు?
- చివరికి అధికార ప్రతినిధులు కూడా అధికారికంగా ఎందుకు మాట్లాడలేకపోతున్నారు?
- కనీసమైన రాజకీయ స్పందనలు కరవవడానికి కారణాలేంటి?
- ఏపీ బీజేపీలో ఎవ్వరూ సౌండ్ చేయడం లేదు.
- అంతా చూద్దాం? చేద్దాం అన్నట్లు నిర్లిప్తంగా ఉంటున్నారట
- ఈ తీరు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను అయోమయంలోకి నెడుతోందన్న చర్చ



**అమరావతి**

ఏపీ బీజేపీలో ఏ స్వరాలూ? వినిపించడం లేదు ఎందుకు? పార్టీలో పూర్తిస్థాయి స్తబ్దత పెరిగిపోవడానికి కారణాలేంటి? చివరికి అధికార ప్రతినిధులు కూడా అధికారికంగా ఎందుకు మాట్లాడలేకపోతున్నారు? వాళ్ళ గొంతులకు అడ్డుపడుతున్నదేంటి? ఎంత అధికార కూటమిలో భాగస్వామి అయినా? కనీసమైన రాజకీయ స్పందనలు కరవవడానికి కారణాలేంటి?ఏపీ బీజేపీలో ఎవ్వరూ సౌండ్ చేయడం లేదు. పార్టీ అధికార ప్రతినిధులైతే? అసలే మాట్లాడ్డం లేదు. స్పందించాల్సిన, నోరు తెరవాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. కానీ? అంతా చూద్దాం? చేద్దాం అన్నట్టు నిర్లిప్తంగా ఉంటున్నారట. ఈ తీరు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను అయోమయంలోకి నెడుతోందన్న చర్చ నడుస్తోంది పార్టీ సర్కిల్స్‌లో. ఎవరి సంగతి ఎలాఉన్నా? కనీసం - మిగతా3లో



## విశాఖ అభివృద్ధికి పదేళ్ల సమయం చాలు

- హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లు
- ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం
- అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం
- డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్

**విశాఖపట్నం**

ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామని, 2047 నాటికి విశాఖ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన అనంతరం రిషికొండలోని ఏ1 - మిగతా3లో

# నకిలీకి చెక్..



- 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్' ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- "నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించేందుకు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్' ను డిజైన్ చేశాం
- స్కాన్ చేస్తే చాలు.. ఆ సీసాకు సంబంధించిన వివరాలన్నీ తెలుస్తాయి
- ఎక్కడ అమ్ముతారో అక్కడే జియో ట్యాగింగ్ అవుతుంది.
- ఈ యాప్, యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూస్తాం.
- నకిలీ మద్యం కేసులో ఎలాంటి రాజీ లేదు.. మొత్తం ప్రక్షాళన చేస్తాం.

**ఉండవల్లి:**

రాష్ట్రానికి కల్తీ మద్యం వైకాపా ప్రభుత్వం నుంచి వారసత్వ సంపదగా వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. నకిలీ మద్యం కేసులో షాకింగ్ వార్తలు బయటకు వస్తున్నాయని, దీనిపై ప్రస్తుతం మాట్లాడదలచుకోలేదన్నారు. కల్తీ మద్యంపై విచారణకు జీవీజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉండవల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో.. నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించేందుకు రూపొందించిన ' ఏపీ ఎక్సైజ్‌సురక్షా యాప్'ను చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నకిలీ మద్యంపై సిట్ బృందంతో మొత్తం ప్రక్షాళన చేస్తామన్నారు. సిట్‌లో రాహుల్‌దేవ్ శర్మ, కె.చక్రవర్తి, మలికా గార్గ్ సభ్యులుగా ఉంటారని చెప్పారు. "నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించేందుకు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్' ను డిజైన్ చేశాం. స్కాన్ చేస్తే చాలు.. ఆ సీసాకు సంబంధించిన వివరాలన్నీ తెలుస్తాయి. ఎక్కడ అమ్ముతారో అక్కడే జియో ట్యాగింగ్ - మిగతా3లో



## ప్రధాని మోదీకి ట్రంప్ ఆహ్వానం!

ఈజిప్ట్ వేదికగా ఇజ్రాయెల్ గాజా మధ్య శాంతి ఒప్పందం జరుగబోతుంది.

మరోవైపు.. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి సైతం మోదీని ఆహ్వానించినట్లు సమాచారం.



## సైనిక స్థావరాలపై తాలిబన్‌ల దాడి

58 మంది పాక్ సైనికులు మృతి

పాక్ సేనలు అఫ్గాన్ రాజధాని కాబూల్‌పై దాడికి పాల్పడగా.. ప్రతీకారంగా తాలిబన్ సైన్యం పాక్ సైనిక స్థావరాలపై దాడులు



## ఎన్డీయే సీట్ల సర్దుబాటు ఖరారు!

భాజపా, జేడీయూకు చెరో 101 స్థానాలు..

లోక్ జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్) 29 స్థానాల్లో బరి

మిగతా వారికి చెరో ఆరు చోప్పున సీట్లు

# నకిలీ మద్యం కేసులో బిగ్ ట్విస్ట్..



- జనార్ధన్ ఫోన్ ఎక్కడ?
- నకిలీ మద్యం కేసులో టీడీపీ గ్యాంగ్.. సాక్ష్యాలను దాచే ప్రయత్నం
- ఆఫ్రికా నుంచి వస్తుండగా తన ఫోన్ ముంబై ఎయిర్‌పోర్టులో పోయిందని జనార్ధన్ చెప్పుకొచ్చారు
- ఈ నేపథ్యంలో జనార్ధన్ పేరుతో మరో సిమ్ తీసుకునేందుకు ఎక్సైజ్ శాఖ ప్రయత్నాలు చేస్తోంది.
- టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక టీడీపీ సిండికేట్ ద్వారా సాగిస్తున్న మద్యం దోపిడీ బహిరంగ రహస్యమే
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాల విధానాన్ని తొలగించి మొత్తం 3,396 మద్యం దుకాణాలను టీడీపీ సిండికేట్‌కు కట్టబెట్టింది

**అమరావతి**

ఏపీలో నకిలీ మద్యం కేసులో ట్విస్ట్‌ల మీద ట్విస్టులు చోటుచేసుకుంటున్నాయి. నకిలీ మద్యం కేసులో టీడీపీ గ్యాంగ్.. సాక్ష్యాలను దాచే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఈ కేసులో ప్రధాని నిందితుడు, టీడీపీ నాయకుడు జనార్ధన్ రావు ఫోన్ మిస్సింగ్ అని కొత్త కోణాన్ని తెర మీదకు తెచ్చారు. ఈ నేపథ్యంలో కీలక ఆధారాలను దాచే ప్రయత్నం జరుగుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా, నకిలీ మద్యం కేసులో టీడీపీ నాయకుడు జనార్ధన్ రావును అరెస్ట్ చేసిన తర్వాత ఆయన ఫోన్ గురించి పోలీసులు ఆరా తీశారు. అయితే, ఆఫ్రికా నుంచి వస్తుండగా తన ఫోన్ ముంబై ఎయిర్‌పోర్టులో పోయిందని జనార్ధన్ చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో జనార్ధన్ పేరుతో మరో సిమ్ తీసుకునేందుకు ఎక్సైజ్ శాఖ ప్రయత్నాలు చేస్తోంది. జనార్ధన్ ఫోన్ కాల్ డేటాను కనుక్కోవడానికి అధికారుల ప్లాన్ చేస్తున్నారు. ఇక, జనార్ధన్ రావు ఫోన్ దొరికితే మరికొందరు టీడీపీ నాయకులు బయటికి వచ్చే అవకాశం ఉంది. ఆయన ఫోన్‌లో ఆర్థిక లావాదేవీల వివరాలు కూడా - మిగతా3లో

# ప్రధాని మోదీకి ట్రంప్ ఆహ్వానం!

**ఢిల్లీ:** ఇజ్రాయెల్, గాజా శాంతి ఒప్పందం నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈజిప్టు వేదికగా సోమవారం జరగబోయే గాజా శాంతి ఒప్పందానికి హాజరు కావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీనిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానించారు. ఈ మేరకు జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. వివరాల ప్రకారం.. ఈజిప్ట్ వేదికగా రేపు ఇజ్రాయెల్ గాజా మధ్య శాంతి ఒప్పందం జరుగబోతుంది. ఈ శాంతి ఒప్పందంలో ప్రధాని మోదీ హాజరు కావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆకాంక్షించారు. ఈ మేరకు మోదీకి ఆహ్వానం పంపించారు. మరోవైపు.. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి సైతం మోదీని ఆహ్వానించినట్లు సమాచారం. చివరి నిమిషంలో ప్రధాని మోదీకి ఈ ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే.. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. మోదీ హాజరుపై ప్రకటన వెలువడాల్సి ఉంది.

**ఇరు పక్షాల అంగీకారం..**

ఇదిలా ఉండగా.. ఆకలి చావులతో రెండేళ్లుగా అల్లాడిపోతున్న కల్లోలిత గాజాలో శాంతి సాధనకు అడుగులుపడిన విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన



20 సూత్రాల శాంతి ప్రణాళికలో మొదటి దశను వైరిపక్షాలైన ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయి. ఈ మేరకు ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేయబోతున్నాయి. రెండేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం పూర్తిగా ముగింపునకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మొదటి దశ ఒప్పందం ప్రకారం.. గాజాలో దాడులు వెంటనే ఆపేయాలి. తమ చెరలో ఉన్న ఇజ్రాయెల్ బందీలను అతిత్వరలో హమాస్ మిలిటెంట్లు విడుదల చేయనున్నారు. అందుకు బదులుగా తమ నిర్బంధంలో ఉన్న పాలస్తీనా ఖైదీలకు ఇజ్రాయెల్ ప్రభుత్వం విముక్తి కల్పించనుంది. అలాగే గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి వెళ్లిపోనుంది.

**రెండు కీలకమైన అంశాలపై రాని స్పష్టత..**

హమాస్ అధీనంలో 20 మంది బందీలు సజీవంగా ఉన్నట్లు అంచనా. భగవంతుడి దయతో వారందరినీ స్వదేశానికి తీసుకొస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు సోషల్ మీడియాలో పోస్టుచేశారు. హమాస్ సైతం స్పందించింది. ఒప్పందం ప్రకారం ఇజ్రాయెల్ సేనలు వెనక్కి వెళ్లిపోవాలని, గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ ప్రభుత్వం అనుమతించాలని పేర్కొంది. ఇజ్రాయెల్ బందీలను విడుదల చేస్తామని వెల్లడించింది. అందుకు బదులుగా ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనా ఖైదీలను తమకు అప్పగించాలని తేల్చిచెప్పింది. మరోవైపు రెండు కీలకమైన అంశాలపై స్పష్టత రాలేదు. ట్రంప్ ప్లాన్ ప్రకారం హమాస్ మిలిటెంట్లు ఆయుధాలు వదిలేసి లొంగిపోవాలి. గాజా పరిపాలన బాధ్యతలను నిపుణులతో కూడిన స్వతంత్ర పాలస్తీనా అథారిటీకి అప్పగించాలి. ఈ రెండింటిపై హమాస్ గానీ, ఇజ్రాయెల్ గానీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.

# 'బ్లూ స్టార్'కు ఇందిర మూల్యం చెల్లించారు'

**న్యూఢిల్లీ:** 'నాడు 'ఆపరేషన్ బ్లూ స్టార్' చేపట్టాలనేది సమిష్టి నిర్ణయం అని, దీనిలో సైన్యం, పోలీసులు, నిఘా, పౌర సేవా రంగాలు పాల్గొన్నాయని, ఈ విషయంలో ఇందిరా గాంధీని మాత్రమే నిందించలేమని' కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి చిదంబరం అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కసౌలిలో జరిగిన ఒక సాహిత్య కార్యక్రమంలో పాల్గొన్న చిదంబరం 1984 నాటి 'ఆపరేషన్ బ్లూ స్టార్'ను ప్రస్తావించారు. పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయాన్ని తిరిగి దక్కించుకునేందుకు అనుసరించిన తప్పుడు మార్గంగా 'ఆపరేషన్ బ్లూ స్టార్'ను ఆయన అభివర్ణించారు. అయితే నాటి సమిష్టి నిర్ణయానికి ప్రధాని ఇందిరా గాంధీ అంతిమ మూల్యం చెల్లించారని చిదంబరం పేర్కొన్నారు. 1984, జూన్‌లో అమృత్ సర్‌లోని స్వర్ణ దేవాలయంలో చొరబడిన ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు ఉద్దేశించిన ఆర్మీ ఆపరేషన్ గురించి చిదంబరం మాట్లాడుతూ నాటి నిర్ణయం ఇందిరా గాంధీ



ఒక్కరే తీసుకోలేదని స్పష్టం చేశారు. అది సమిష్టి నిర్ణయం అని, ఇందిగా గాంధీని మాత్రమే నిందించలేమని అన్నారు. అనంతరం పంజాబ్ గురించి మాట్లాడిన ఆయన ఖలిస్తాన్ ఉద్యమాలు చాలావరకు తగ్గిపోయాయని, ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులే ఆ రాష్ట్రానికి ప్రధాన సమస్యగా మారాయని అభిప్రాయపడ్డారు.

**ఆపరేషన్ బ్లూ స్టార్**

ఆపరేషన్ బ్లూ స్టార్ 1994, జూన్ ఒకటి నుండి జూన్ ఎనిమిది వరకు జరిగింది. అకల్ తఖ్త్, స్వర్ణ దేవాలయ సముదాయంలోకి చొరబడిన భింద్రాన్‌వాలే, అతని అనుచరులను తరిమికొట్టేందుకు ప్రభుత్వం ఆర్మీ ఆపరేషన్ ప్రారంభించింది. దీనిలో ట్యాంకులు, భారీ ఫిరంగిదళాలు పాల్గొన్నాయి. ఫలితంగా ఉగ్రవాదులు, సైనికులు, పౌరులు మరణించారు. ఈ దాడి సిక్కు సమాజాన్ని తీవ్రంగా బాధించింది. వారిలో ఆగ్రహాన్ని రేకెత్తించింది. 1984 అక్టోబర్ 31న, స్వర్ణ దేవాలయంపై జరిగిన దాడికి ప్రతీకారంగా ఇందిరా గాంధీని ఆమె సిక్కు అంగరక్షకులు హత్య చేశారు. అనంతరం భారతదేశం అంతటా సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగాయి.

# ఎన్డీయేే సీట్ల సర్దుబాటు ఖరారు!

బిహార్ ఎన్నికల నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఖరారైంది. భాజపా, జేడీయూలు చెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్) 29 స్థానాల్లో బరిలో దిగనుంది. కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్‌ఏఎం)కు, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుశ్వాహా సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌మోర్చా (ఆర్ఎల్ఎం)కు ఆరు చొప్పున సీట్లు కేటాయించారు. కూటమి పక్షాలు ఈ సర్దుబాటును స్వాగతించాయని కేంద్రమంత్రి, భాజపా సీనియర్ నేత ధర్మేంద్ర ప్రధాన్ ట్వీట్ చేశారు. బిహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

**జేడీయూలో అభ్యర్థుల ఎంపిక కొలిక్కి**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి పార్టీల్లో సీట్ల కేటాయింపుపై ముమ్మర కసరత్తు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌కు చెందిన జేడీయూలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. 243 స్థానాల్లో 103 స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉందని ఓ సీనియర్ నేత వెల్లడించారు. దాదాపు అన్ని స్థానాల్లో అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయని, నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని చెప్పారు. వారి పేర్లను మాత్రం ఆయన వెల్లడించలేదు. "జేడీయూ పోటీ చేయనున్న స్థానాలను ఇప్పటికే గుర్తించాం. ఆయా అభ్యర్థులను కూడా ఖరారు చేశాం. పనితీరు బాగాలేని నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను కొత్తవారితో భర్తీ చేసే అవకాశం ఉంది. భాగల్‌పుర్, నవాదా, బంకా జిల్లాల్లో ఈ నాలుగు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అదేవిధంగా గత వారం మా ఎమ్మెల్యే సంజీవ్ కుమార్



ఆర్జేడీలో చేరిన నేపథ్యంలో.. పర్బత్తా స్థానంలో కొత్త అభ్యర్థిని బరిలోకి దింపనున్నాం. మాజీ ఎమ్మెల్యే బీమా భారతీ ప్రతిపక్ష పార్టీలో చేరడంతో.. రుపౌలిలోనూ ఇదే విధంగా ముందుకెళ్తాం" అని జేడీయూ నేత తెలిపారు. సీట్ల సర్దుబాటుపై ఎన్డీయే సీనియర్ నేతలు తగిన సమయంలో అధికారిక ప్రకటన చేస్తారన్నారు. ఎన్డీయేలో సీట్ల సర్దుబాటుపై ఆదివారం ప్రకటన వెలువడుతుందని భాజపా బిహార్‌శాఖ అధ్యక్షుడు దిలీప్ జైశ్వాల్ ఇప్పటికే తెలిపారు. కాషాయ పార్టీ 102 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో 22 సీట్లలో పోటీ చేసిన లోక్ జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్) అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్.. ఈసారి అదనపు సీట్లు అడుగుతున్నారు. ఎన్డీయేలోని హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్‌ఏఎం), రాష్ట్రీయ లోక్‌మోర్చా (ఆర్ఎల్ఎం)లకు గౌరవప్రదమైన సంఖ్యలో సీట్ల కేటాయింపు ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# తొక్కిసలాట ఘటనకు సెంథిల్ బాలాజీనే కారణం

**కరూర్:** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ర్యాలీలో తొక్కిసలాట ఘటనపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రమాదానికి డీఎంకే పార్టీ మాజీ నేత సెంథిల్ బాలాజీనే కారణమని ఆరోపించారు. పథకం ప్రకారం ఆయన ఆ ప్రాంతంలో తొక్కిసలాట జరిగేలా చేశారని..అందువల్లే 41మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. 2026 ఏప్రిల్ 20 తర్వాత తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని.. జనవరి 10 తర్వాత ఈ కూటమి ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటారని నాగేంద్రన్ పేర్కొన్నారు. డీఎంకే కూటమిలోని రెండు వర్గాలకు మధ్య విభేదాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ వాటితో కలిసి పోటీ చేస్తుందా లేదా అనే విషయంపై స్పష్టత లేదన్నారు. డీఎంకే అధికారం చేపట్టి నాలుగేళ్లైనా రాష్ట్ర అభివృద్ధి కోసం ఏమీ చేయని ముఖ్యమంత్రి స్టాలిన్ తన కొడుకును మాత్రం ఉప ముఖ్యమంత్రిని చేశారన్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీటన్నిటికి ఆయన జవాబు చెప్పాల్సి ఉంటుందన్నారు. కాగా కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత తమిళనాడు రాజకీయాలు మరింత వేడెక్కాయి.




ఒకవైపు విజయ్‌తో కూటమి చర్చలకు అన్నాడీఎంకే ప్రయత్నాలు చేస్తుండగా.. మరోవైపు టీవీకేతో పొత్తు పెట్టుకోవాలంటూ కాంగ్రెస్‌లోని ఓ వర్గం పట్టుపడుతున్నాయి. ఈ క్రమంలోనే అన్నాడీఎంకే నేత, ప్రతిపక్ష నాయకుడు ఎడప్పాడి పళనిసామి ఈనెల 6న విజయ్‌కు ఫోన్ చేసి.. ఆయనకు పూర్తి మద్దతు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అదే సమయంలో కూటమి ఏర్పాటు చర్చలకు ఆహ్వానం పలికినట్లు తెలుస్తోంది. ఉమ్మడి శత్రువైన డీఎంకేను వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఓడించడానికి ఒకే కూటమి గొడుగు కిందకు రావడం అవసరమని సూచించగా పొంగల్ తర్వాత తన వైఖరి వెల్లడిస్తానని విజయ్ సమాధానం ఇచ్చారని సమాచారం. మరోవైపు కేంద్రమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

## సైనిక స్థావరాలపై తాలిబన్‌ల దాడి..



అఫ్గానిస్థాన్ పాకిస్థాన్ దేశాల సరిహద్దుల్లో ఇరు దేశాల సైన్యాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పాక్ సేనలు అఫ్గాన్ రాజధాని కాబూల్ పై దాడికి పాల్పడగా.. ప్రతీకారంగా తాలిబన్ సైన్యం పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేసింది. ఈ క్రమంలో తాము 58 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టామని అఫ్గానిస్థాన్ ప్రకటించింది. ఇస్లామాబాద్ పదేపదే తమ సరిహద్దుల ఉల్లంఘనలకు పాల్పడిన నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు అఫ్గాన్ తెలిపింది. ఐసిస్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించొద్దని పాకిస్థాన్‌ను హెచ్చరించింది. కాబుల్‌తోపాటు ఓ మార్కెట్‌పై పాకిస్థాన్ బాంబు దాడులు చేసిందని ఇటీవల అఫ్గానిస్థాన్ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే పాక్ దళాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు చేపట్టినట్లు తెలిపింది. తమ సేనలు పొరుగు దేశానికి చెందిన 25 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్నాయని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ వెల్లడించారు. 58 మంది పాక్ సైనికులు మృతి చెందారని, మరో 30 మంది గాయపడ్డారని చెప్పారు. ఇటీవల కాబుల్‌లో భారీ పేలుళు చోటుచేసుకున్నాయి. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ చీఫ్ నూర్ వాలి మెహ్సూద్ స్థావరం లక్ష్యంగా పాక్ యుద్ధవిమానాలు దాడి చేశాయి.

## 'ఆమె' అర్ధరాత్రి ఎందుకు బయటకు వెళ్లింది?: సీఎం మమత



**దుర్గాపూర్:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో శుక్రవారం(అక్టోబర్ 10వ తేదీ) వైద్య విద్యార్థినిపై అత్యాచారం జరగడంపై సీఎం మమతా బెనర్జీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది తనను షాక్‌కు గురి చేసిందని, బాధితురాలికి కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే అర్ధరాత్రి సమయంలో సదరు విద్యా?ర్థిని బయటకు వెళ్లడాన్ని మీడియా సమక్షంలో ప్రశ్నించారు. అసలు అర్ధరాత్రి సమయంలో విద్యార్థులను క్యాంపస్ నుండి బయటకు ఎలా వెళ్లనిచ్చారని సీఎం మమతా నిలదీశారు. ఇది సరైన పద్ధతి కాదని, విద్యార్థుల క్యాంపస్‌లు అనేవి అత్యంత పకడ్బందీగా ఉండాలని ఆమె అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితుల్ని పట్టుకుని శిక్ష పడేలా చేస్తామన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న కాలేజీల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. నైట్ కల్చర్‌కు విద్యార్థుల్ని దూరంగా ఉంచాల్సిన బాధ్యత ఆయా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలేదేనని స్పష్టం చేశారు. మరో వైపు విద్యార్థులు కూడా తమని తాము రక్షించుకునేలా ఉండాలన్నారు. ఆ విద్యార్థిని కాలేజ్ క్యాంపస్ నుండి రాత్రి గం. 12,30 ని.లకు ఎలా వచ్చిందన్నారు మమత. ఇ?క బీజేపీ అధికారంలో ఉన్న ఒడిశాలో కూడా ఈ తరహా ఘటనలు జరుగుతున్నాయని, అలాగే ఉత్తర్‌ప్రదేశ్, మణిపూర్, బీహార్‌లలో కూడా అత్యాచార ఘటనలు ఎక్కువగా ఉన్నాయన్నారు.

**మమత వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్**

మమతా బెనర్జీ వ్యాఖ్యలపై రాష్ట్ర బీజేపీ మండిపడింది. బాధితురాలికి న్యాయం జరిగే మాటను పక్కను పెట్టి, వేరే ఏవో కథలు సీఎం మమత చెబుతున్నారని ధ్వజమెత్తింది. ఆర్జీ కర్, సందేశ్‌ఖలి తర్వాత, ఇప్పుడు ఈ భయంకరమైన కేసులో న్యాయం కాకుండా, ఆమె బాధితురాలినే నిందిస్తున్నారు' అని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా 'ఎక్స్' వేదికగా విమర్శించారు. అంటే సీఎం మమతా చెప్పేది ఏమిటంటే.. అర్ధరాత్రి అమ్మాయిలనేవారు బయటకు వెళ్లొదని చెబుతున్నారా? అంటూ ప్రశ్నించారు.

## అవసరమైతే పోరాటానికి వెనుకాడం..
## ట్రంప్ టారిఫ్స్‌పై చైనా కామెంట్


చైనా దిగుమతులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంపై చైనా స్పందించింది. సుంకాల విషయంలో అగ్రరాజ్యం ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తోందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ దుయ్యబట్టింది. ట్రంప్ తీసుకుంటున్న ఈ చర్యలు తమ దేశ ప్రయోజనాలకు తీవ్ర హాని కలిగిస్తాయని చైనా ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణంగా తాము ఎవరితోనూ ఘర్షణలకు దిగమని, అవసరం వస్తే మాత్రం పోరాడటానికి వెనకాడమని స్పష్టంచేసింది. మాపై చర్యలకు ప్రతి చర్యలు కూడా ఉంటాయని తెలిపింది. ట్రంప్ ఏకపక్షంగా తీసుకుంటున్న నిర్ణయాలు ఇరుదేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నది. అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంపై ట్రంప్ ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ సుంకాలు విధిస్తానంటూ హెచ్చరికలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీని రద్దు చేసుకుంటానంటూ బెదిరింపులకు దిగారు. ఈ క్రమంలోనే చైనా దిగుమతులపై అదనంగా మరో 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. నవంబర్ 1 నుంచి ఇవి అమలులోకి వస్తాయని తెలిపారు. చైనా తీసుకునే చర్యలను బట్టి తదుపరి చర్యలు ఉంటాయన్నారు. గతంలోనూ అమెరికా-చైనాల మధ్య వాణిజ్యయుద్ధం జరిగింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరిగిన వాణిజ్య వివాదం తగ్గించే లక్ష్యంగా ఇరుదేశాల మధ్య చర్చలు కూడా జరిగాయి. ఈ విధంగా ట్రేడ్ డీల్‌కు ఇరుదేశాలు అంగీకరించినప్పటికీ అది కొలిక్కి రాలేదు. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి.



# విశాఖ అభివృద్ధికి పదేళ్ల సమయం చాలు

-మొదటిపేజీ తరువాయి

గ్రాండ్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడున్న ఐటీ ప్రొఫెషనల్స్ కు, సీఈవోలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిజాయతీగా చెప్పాలంటే.. 1990ల్లో లో పలు ఐటీ సంస్థలు హైదరాబాద్ కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైబర్ టవర్స్ ను నిర్మించారు. దీనివల్ల అనేక సంస్థలు హైదరాబాద్ కు వచ్చాయి. హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళు పైనే పట్టింది. విశాఖకు పదేళ్లకు మించి పట్టదు. అది మా కమిట్ మెంట్. కంపెనీలు తీసుకురావడం వెనుక ఉన్న శ్రమను ప్రజలు గుర్తించాలి. రాజు గారిని మొదటిసారిగా 2017లో కాలిఫోర్నియాలో కలిశాను. ఆ సమయంలోనే మొదలైంది ఈ ప్రయాణం. ఆయనను విశాఖ, ఆంధ్రప్రదేశ్ కు తీసుకువచ్చేందుకు నాకు 8 ఏళ్ల సమయం పట్టింది. పెట్టుబడుల కోసం ఇప్పుడు మనం ఇతర రాష్ట్రాలతోనే కాదు.. ఇతర దేశాలతో పోటీపడుతున్నాం. ఈ కష్టాన్ని ప్రజలు కూడా అర్థం చేసుకున్నారు. ఈ పెట్టుబడులు ఒక్కరోజులో రాలేదు. మంతెన రామరాజు, ఎన్ఆర్ఐ టీడీపీ నేత సాగర్ దొడ్డపనేని, కాటంనేని భాస్కర్ ఈ ప్రాజెక్ట్ ను విశాఖపట్నానికి తీసుకురావడంలో ఎంతో కీలకపాత్ర పోషించారు. ఈ ప్రాజెక్ట్ వెనుక ఎంతో మంది కృషి ఉంది. గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. విశాఖపట్నం ఏపీకి ఆర్థిక రాజధాని. ఇది మా అజెండా. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రజలు ఆ విధంగానే ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. 94 శాతం సీట్లతో విజయం సాధించాం. సమర్థ పాలనకు, ఉద్యోగాల సృష్టికి, విశాఖను ఆర్థిక రాజధానిగా చేయడానికి ప్రజలు స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. ఈ నగరంపై నాకు ప్రత్యేకమైన ప్రేమ ఉంది. 2019లో రాష్ట్రంలో, ఇతర ప్రాంతాల్లో మేం ఓడిపోయినా విశాఖ ప్రజలు మాత్రం మాతోనే ఉన్నారు. విశాఖ ప్రజలు ధైర్యవంతులు. 2014 సమయంలో హుద్ హుద్ విపత్తు వచ్చినప్పుడు నగరం తీవ్రంగా నష్టపోయింది.



అప్పుడు విశాఖ ప్రజలు నగర పునరుద్ధరణకు చంద్రబాబునాయుడు ఎంతో మద్దతుగా నిలిచారు. ఆ సమయంలో ప్రధాని మోదీ గారు కూడా నష్టాన్ని స్వయంగా చూశారు. ఇంత విధ్వంసం తర్వాత కూడా ప్రజలు చిరునవ్వుతో చేతులు ఊపుతూ స్వాగతం పలికారు. అది విశాఖ ప్రజల స్ఫూర్తి.

గత 17 నెలల్లో ఏపీకి వచ్చిన 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్లో 50 శాతం కంటే ఎక్కువగా గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ కు వచ్చాయి. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ విశాఖకు వస్తోంది. భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖపట్నానికే వస్తోంది. దీనివల్ల శక్తివంతమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. సూపర్ సిక్స్ హామీల్లో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. విశాఖలో 3 లక్షల మంది యోగాంధ్ర నిర్వహించి గిన్నీస్ బుక్ వరల్డ్ రికార్డ్ సృష్టించాం. ఇది చూసి ప్రధాని గారు ఆశ్చర్యపోయారు. ఇదీ విశాఖ ప్రజల నిబద్ధత. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోగలిగాం. కేంద్రం స్టీల్ ప్లాంట్ కు రూ.11వేల కోట్ల సాయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేల కోట్లు అందించింది. మూడు ఫర్నేస్ లు ఇప్పుడు పనిచేస్తున్నాయి. వంద శాతం సామర్థ్యంతో నడిపి ప్లాంట్ ను లాభదాయకంగా మారేలా చేస్తాం. నిధులు అడగాల్సిన అవసరం రాకూడదు. ఇదే మా లక్ష్యం. రూ.14వేల కోట్ల సాయం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించడమే కాదు.. అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం. ఇది కేవలం ఏపీ ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కాదు.. భారత్ ఆర్థిక వ్యవస్థకూ దోహదం చేస్తుంది. రైల్వే జోన్ సాధించాం, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం. ఇప్పుడు టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ఐటీ కంపెనీలు వస్తున్నాయి. వచ్చే మూడు నెలల్లో విశాఖకు మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఏ ఒక్క పెట్టుబడి పొరుగు రాష్ట్రాలకు వెళ్లకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇది తొలి అడుగు మాత్రమే. మొత్తం ఎకో సిస్టమ్ రావాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిఫీ ఛైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఐటీ కమ్యూనికేషన్ అండ్ ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, ఇతర ఉన్నతాధికారులు ఎన్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండను ఏం చేద్దాం

**విశాఖపట్టణం :** విశాఖ రుషికొండ భవనాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఈ భవనాల వినియోగం విషయంలో ఏపీ ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇప్పటికే అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతోంది. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి ఏపీ ప్రభుత్వానికి ఏర్పడింది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో 500 కోట్ల రూపాయలతో రుషికొండ భవనాలను నిర్మించారు. కానీ ఎందుకు నిర్మించారో అధికారికంగా ప్రకటించలేదు వైసీపీ ప్రభుత్వం. అయితే అది ముఖ్యమంత్రి పరిపాలన కార్యాలయంగా భావించి నిర్మించారని.. అందులో తప్పు ఏముందని అప్పట్లో వైసీపీ నేతలు ప్రశ్నించేవారు. కానీ ఇప్పుడు దానిపై కనీసం కూడా మాట్లాడడం లేదు.విశాఖలో ల్యాండ్ మార్క్.. విశాఖలో రిషికొండ అనేది ఒక ల్యాండ్ మార్క్. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం. అక్కడ కొండను గుల్ల చేసి పర్యాటక ఆనవాళ్లను తొలగించారు. భారీ భవంతులను నిర్మించారు. పర్యాటక శాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పూర్తి చేశారు. కానీ ఫలానా కోసం నిర్మాణాలు అని చెప్పలేకపోయారు. పనులు పూర్తి చేసి ప్రారంభించలేకపోయారు. విశాఖ పాలనా రాజధానిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అది ముఖ్యమంత్రి కార్యాలయం కోసమేనని అప్పట్లో మంత్రులు ఒకరిద్దరు ప్రకటించారు. కానీ అధికారికంగా ప్రకటించేందుకు అప్పటి వైసిపి ప్రభుత్వం ముందుకు రాలేదు. 2024 ఎన్నికల్లో వైసీపీ గెలిచి ఉంటే మాత్రం ఆ భవనాల నుంచి ముఖ్యమంత్రి తప్పకుండా ప్రారంభించి ఉండేది అన్నది బహిరంగ రహస్యం.అయితే కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతోంది. కానీ రుషికొండ భవనాల వినియోగం విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోతోంది. మొన్న ఆ మధ్యన సినిమాల



చిత్రీకరణతో పాటు సినీ పరిశ్రమకు సంబంధించి ఉపయోగించుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగింది. పర్యాటక రంగంలో పేరు మోసిన సంస్థలకు అద్దెకు ఇవ్వాలన్న ప్రతిపాదన కూడా వచ్చింది. ఆపై పర్యాటక అతిథి గృహాలుగా, భారీ ఎగ్జిబిషన్ల నిర్వహణకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న ప్రతిపాదనలు కూడా వచ్చాయి. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు.తాజాగా ఈరోజు క్యాబినెట్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో రుషికొండ భవనాలపై మరోసారి చర్చ జరిగింది. భవనాల నిర్వహణ, విద్యుత్ చార్జీలకు నెలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని.. గతంలో రుషికొండ పర్యాటక ప్రాంతం ద్వారా నెలకు కోటి రూపాయలు ఆదాయం సమకూరేదని మంత్రులు ప్రస్తావించారు. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిందేనని అభి.ప్రాయపడ్డారు. ఈ తరుణంలో సీఎం చంద్రబాబు ప్రజాభి.ప్రాయం కోసం ప్రకటనలు ఇవ్వాలని.. ప్రజలు కోరుకున్న విధంగానే రుషికొండ భవనాలను వినియోగించుకుందామని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే రుషికొండ భవనాల విషయం అటు తిరిగి ఇటు తిరిగి ప్రజల చేతుల్లోకి వెళ్లడం విశేషం.

## రాధా ఫ్రెండ్ షిప్...
## బూమ్ రాంగ్ అవుతుందా

**విజయవాడ :** ఉమ్మడి ఏపీలో వంగవీటి కుటుంబానికి ఘనమైన చరిత్ర. వంగవీటి మోహన్ రంగా ఒక చరిత్ర సృష్టించారు. ప్రజా సంఘాల నాయకుడిగా విజయవాడలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే అయ్యింది ఒక్కసారి మాత్రమే అయినా.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయ్యారు. కాపు సామాజిక వర్గానికి అండగా నిలిచారు. అందుకే ఆయన చనిపోయి మూడున్నర దశాబ్దాలు అయినా ఆయన మాత్రం తెలుగు రాజకీయాల్లో సజీవంగా ఉన్నారు. అయితే ఆయన పేరుతో రాజకీయ పార్టీలు లబ్ది పొందుతున్నాయి తప్ప.. ఆయన వారసుడు వంగవీటి రాధాకృష్ణ మాత్రం లాభపడింది తక్కువ. దానికి ఆయన స్వయంకృతాపరాధం ఉంది. మనం తీసుకునే నిర్ణయాలు.. అనుసరించే వ్యూహం బట్టి రాజకీయాల్లో రాణింపు ఉంటుంది. ఈ విషయంలో మాత్రం ఆయన తొందరపాటు చర్యలే ఆయనకు ఈ పరిస్థితికి తెచ్చిపెట్టాయి. 2004లో విద్యార్థి దశలో ఉన్నారు వంగవీటి రాధాకృష్ణ. ఆ సమయంలో పాదయాత్ర చేశారు రాజశేఖర్ రెడ్డి. వంగవీటి మోహన్ రంగ కుమారుడిగా గుర్తించి రాధాకృష్ణను ప్రోత్సహించారు. ఏకంగా అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచిన రాధాకృష్ణ 3 పదుల వయసు లోనే అసెంబ్లీలో అడుగుపెట్టారు. అందరి దృష్టిని ఆకర్షించగలిగారు. అయితే 2009లో ఆయన చేసిన తప్పిదం శాపంగా మారింది. ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లిపోయారు రాధాకృష్ణ. రాజశేఖర్ రెడ్డి వద్దని వారించినా వినలేదు. ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అదే ఎన్నికల్లో రెండోసారి కాంగ్రెస్ తరపున గెలిచి ఉంటే తప్పకుండా వంగవీటి రాధాకృష్ణ మంత్రి అయ్యేవారు. ఏపీ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగేవారుఅయితే అదే ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లో విలీనం అయిన వేళ చాలా బాధపడ్డారు రాధాకృష్ణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరపున 2014 ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. వైసీపీ సైతం అధికారంలోకి రాలేదు. కనీసం రాధాకృష్ణకు గుర్తింపు దక్కలేదు. 2019 ఎన్నికల్లో వైసీపీ టికెట్ లభించలేదు. దీంతో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు రాధాకృష్ణ. అది మొదలు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి తరుపున ప్రచారం చేశారు. అయితే చంద్రబాబుతో పాటు లోకేష్ రాధాకృష్ణకు మంచి అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. కానీ ఇప్పుడు స్నేహితుల రూపంలో ఆయనకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.వైసిపి హయాంలో కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరు అందరికీ తెలిసిందే. వారిద్దరి ప్రవర్తన పై వైసీపీలో సైతం అభ్యంతరాలు ఉన్నాయి. అయితే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రాధాకృష్ణను ఆ పార్టీలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినట్లు వార్తలు వచ్చాయి. అదీ జరగలేదు. అయితే ఇప్పుడు రాధాకృష్ణకు మంచి అవకాశాలు దక్కే పరిస్థితి ఉన్న నేపథ్యంలో.. స్నేహం పేరిట వల్లభనేని వంశీతో పాటు నాని ఆయనను కలవడానికి టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. వైసీపీ హయాంలో అధినేత చంద్రబాబుతో పాటు లోకేష్ ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన వ్యక్తులతో వంగవీటి రాధాకృష్ణ ఎలా కలుస్తారని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు రాధాకృష్ణ రాజకీయ ఎదుగుదలకు సరైన నిర్ణయాలు తీసుకోలేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న తరుణంలో.. తన కెరీర్ కు ఇబ్బంది కలిగించే స్నేహాన్ని దూరం పెట్టడమే మేలన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాజకీయాలు వేరు, స్నేహాలు వేరు అని అనవచ్చు. కానీ విపరీతమైన ధోరణిలతో వ్యవహరించే అటువంటి వారికి దూరంగా ఉండడం చాలా మేలు. ఈ కారణంతో వంగవీటి రాధాకృష్ణ కూటమి ప్రభుత్వంలో పదవి దక్కదు అని చెప్పలేము కానీ.. వీటిపై అభ్యంతరాలు వ్యక్తం చేసేవారు చాలామంది ఉంటారు. ఇక తెలుసుకోవాల్సింది వంగవీటి రాధాకృష్ణ.

## నకిలీకి చెక్..

-మొదటిపేజీ తరువాయి

అవుతుంది. మరోచోట అమ్మేందుకు వీల్లేదు. అలా చేస్తే నేరం కూడా. స్కాన్ చేశాక తయారీ కేంద్రం, తేదీ, బ్యాచ్ అన్నీ వివరాలు తెలుస్తాయి. ప్రస్తుతం గూగుల్ ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంది. వినియోగదారులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్, యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూస్తాం. నకిలీ మద్యం కేసులో ఎలాంటి రాజీ లేదు.. మొత్తం ప్రక్షాళన చేస్తాం. బెల్ట్ షాపుల్లో అమ్మేవారిపై కఠిన చర్యలు ఉంటాయి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి, మరో వైపు కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని గత పాలకులు చిన్నాభిన్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ మద్యాన్ని చట్టబద్ధం చేసి మరీ నేర సామ్రాజ్యం సృష్టించారని మండిపడ్డారు. కల్తీ మద్యం నివారణకు సిట్, గంజాయ్ నివారణకు ఈగల్ బృందాలు ఏర్పాటు చేసి కట్టడి చేశామని సీఎం వెల్లడించారు. ఇంత చేస్తున్నా కొందరు బరితెగిస్తే చూస్తూ ఊరుకుంటామా అని హెచ్చరించారు. నేరస్థులు ఏ ముసుగులో వచ్చినా కట్టడి చేసి తీరుతామని తేల్చిచెప్పారు. ఎంతటి వారైనా, ఎవరైనా ఉపేక్షించేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో తప్పులు చేస్తే ఉపేక్షించే సమస్యే లేదన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం చెప్పారు.

## నకిలీ మద్యం కేసులో బిగ్ ట్విస్ట్..

-మొదటిపేజీ తరువాయి

ఉండే అవకాశం ఉందని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. కానీ, ముంబై ఎయిర్‌పోర్టులో ఫోన్ పోయిందనే ఆయన వ్యాఖ్యలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**టీడీపీ సిండికేట్.. :** ఇదిలా ఉండగా.. 2024లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక టీడీపీ సిండికేట్ ద్వారా సాగిస్తున్న మద్యం దోపిడీ బహిరంగ రహస్యమే. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాల విధానాన్ని తొలగించి మొత్తం 3,396 మద్యం దుకాణాలను టీడీపీ సిండికేట్‌కు కట్టబెట్టింది. పర్మిట్ రూమ్‌లకు అనుమతులిచ్చింది. 75 వేల బెల్ట్ దుకాణాలు ఏర్పాటు చేసినా ఉదాసీనంగా ఉంటోంది. 540 బార్లను (త్వరలో మరో 300 బార్లు కూడా) టీడీపీ సిండికేట్‌కు కట్టబెట్టింది. ఇలా రాష్ట్రంలో మద్యం నెట్‌వర్క్‌ను టీడీపీ సిండికేట్ గుప్పిటపట్టింది. అనంతరం జయచంద్రారెడ్డి, సురేంద్రనాయుడు, జనార్దన్‌రావు ఆధ్వర్యంలో ఆఫ్రికా మోడల్ నకిలీ మద్యం యూనిట్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసింది. టీడీపీ సీనియర్ నేతలకు ప్రాంతాలవారీగా పంపిణీ బాధ్యతలు అప్పగించింది. నకిలీ మద్యాన్ని ప్రభుత్వ లైసెన్స్ పొందిన ప్రైవేటు మద్యం దుకాణాలు, పర్మిట్ రూమ్‌లు, బార్లు, బెల్ట్ షాపుల్లో దర్జాగా విక్రయిస్తూ భారీ దోపిడీకి తెగబడుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తొలి ఏడాదిలోనే రూ.5,280కోట్లు కొల్లగొట్టిన ఈ మద్యం మాఫియా వచ్చే నాలుగేళ్లలో మరో రూ.40 వేల కోట్లు కొల్లగొట్టేందుకు సిద్ధపడింది. అందులో 30 శాతం వాటా కరకట్ట బంగ్లాకే ముడుపులుగా చెల్లించాలన్నది డీల్.

## జగన్ పోరాటంపై ప్రజా స్పందన ఎలా ఉందో?

**విశాఖపట్టణం :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నంలో చేసిన పర్యటన ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదు అని వ్యతిరేకత వ్యక్తం చేయడం, దీర్ఘకాలిక ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చడం ప్రధానాంశంగా నిలిచింది. అయితే, ఈ పర్యటన నిజంగా రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో అంచనా వేయడం కష్టం.జగన్ పర్యటనలకు తరచుగా పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారు, కానీ జనమద్దతు నిజానికి ఎంతవరకు ఉందో చెప్పడం అసాధ్యం. గత 15 ఏళ్లుగా ఆయన పర్యటనలకు జన సమూహం వస్తూ ఉంటే, ఆ మద్దతు రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో స్పష్టంగా అర్థం కావడం లేదు. నర్సీపట్నం పర్యటనలో కూడా పెద్ద జనసమూహం ఉత్సాహంతో వచ్చింది. అదే సమయంలో, వ్యతిరేక వర్గాలు కూడా ప్రతిఘటన చూపించాయి. ముఖ్యంగా డాక్టర్ సుధాకర్ మరణం నేపథ్యంలో కొన్ని దళిత సంఘాలు జగన్ పర్యటనను వ్యతిరేకించాయి.ఈ పరిస్థితులు ప్రజల పై జగన్ ప్రభావం అంచనా వేయడం కష్టతరం చేస్తాయి. ప్రజల హైప్ ఉన్నప్పటికీ, వాస్తవ మద్దతు ఎంత ఉందో స్పష్టంగా చెప్పలేమని అనిపిస్తోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ పర్యటన విజయవంతమని, ప్రజల మధ్య సానుకూల ప్రభావం చూపించిందని చెప్పడం జరుగుతోంది. అయినప్పటికీ, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పర్యటన సక్సెస్ అయినా, రాజకీయ ఫలితాలు పరిమితమే అన్న టాక్ నడుస్తుంది.ఇంకా, ఈ పర్యటనలో మొదటిసారి వ్యతిరేకతల స్పష్టత గమనించదగ్గది. గతంలో జగన్ పర్యటనలు సులభంగా, ఎటువంటి వ్యతిరేకత లేకుండా సాగాయి, కానీ ఇప్పుడు వివిధ వర్గాల నిరసనలు పర్యటనల్లోకి ప్రవేశించాయి. ఐదేళ్ల పాలనలో ఎదురైన లోపాలు, ప్రజల ఆగ్రహం ఈ పర్యటనల్లో ప్రత్యక్షంగా దర్శనమిచ్చాయి.జగన్ మోహన్ రెడ్డి ఈ పర్యటన ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, వ్యతిరేకత, మద్దతు మిశ్రమంగా ఉండడం వలన, రాజకీయంగా సాధించిన ఫలితాన్ని అంచనా వేయడం కష్టతరం. నర్సీపట్నం పర్యటన, పార్టీ కోసం ఒక కొత్త పరీక్షగా, రాజకీయ సన్నివేశంలో ప్రత్యేక సందర్భంగా నిలిచింది. మొత్తానికి, జగన్ పర్యటనలో ప్రజల మద్దతు ,వ్యతిరేకత, పార్టీ హైప్ రాజకీయ సవాళ్ల సమ్మేళనం ఒక ప్రత్యేక రాజకీయ పరిస్థితిని సృష్టించింది. నవంబర్ 25 వరకు సాగే ఈ ఉద్యమం "కోటి సంతకాల ప్రజా పోరాటం" గా నిర్వహించనున్నారు.ఉద్యమం మొదటి దశలో గ్రామస్థాయిలో సంతకాల సేకరణ జరుగుతుంది. నవంబర్ 22 వరకు ప్రతి గ్రామంలో ప్రజలు పాల్గొని తమ సంతకాలను ఇవ్వనున్నారు. నవంబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించనున్నారు. నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో కూడా ప్రజా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది.తరువాత దశలో, నవంబర్ 23న సేకరించిన సంతకాల పత్రాలను నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు తరలిస్తారు. నవంబర్ 24న లారీలలో వాటిని తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చి ప్రజల సమక్షంలో ప్రదర్శిస్తారు. చివరిగా నవంబర్ 25న ఆ కోటి సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్నారు.ఈ ఉద్యమం ద్వారా ప్రజల అభిప్రాయం స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే జగన్ ఉద్దేశ్యంతో ఉన్నారు. ప్రజా ఆస్తులను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఇవ్వడం సరైంది కాదని, ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. మెడికల్ విద్య మరియు వైద్య సేవలు ప్రభుత్వ బాధ్యతగా కొనసాగాలని, ప్రజలు కూడా దీనిపై స్పష్టమైన సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయంగా కూడా ఈ ఉద్యమం జగన్ మోహన్ రెడ్డికి ఒక పరీక్షగా మారింది. ప్రజల మద్దతు ఎంతవరకు లభిస్తుందో, ప్రభుత్వం ఈ ఒత్తిడికి ఎలా స్పందిస్తుందో అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది.

## కమలంలో వినిపించని సౌండ్

-మొదటిపేజీ తరువాయి

అధికార ప్రతినిధులైనా మాట్లాడాలి కదా..? వాళ్ళెందుకు రియాక్ట్ అవడం లేదు? అలా ఎందుకు జరుగుతోందని ఆరా తీస్తే? అంతా అధ్యక్షులవారి మహిమ అన్న సమాధానం వస్తోందట. మేం కూడా మా అధ్యక్షుడిని ఫాలో అయిపోతున్నాంలే.ఆయనగారికి లేని దురద మాకెందుకంటూ సన్నిహితుల దగ్గర అంటున్నట్టు సమాచారం. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవే ఏ విషయంలోనూ ఓపెన్‌గా మాట్లాడ్డం లేదు? ఇక మేమేం నోరు తెరుస్తామని అంటున్నట్టు సమాచారం. మాధవ్ ఎప్పటికప్పుడు సిద్ధాంతాల గురించి చెప్పడమే తప్ప?క్షేత్ర స్థాయిలో రాజకీయ కార్యాచరణపై దృష్టి పెట్టడం లేదన్న అసంతృప్తి ఉందట ఏపీ బీజేపీ వర్గాల్లో. ఆయన జిల్లాల పర్యటనల్లో కూడా సిద్ధాంత పరమైన చర్చలే తప్ప? రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడం, రాజకీయంగా ఉనికి చాటుకోవడం లాంటి అంశాల మీద దృష్టి సారించడం లేదని చెప్పుకుంటున్నారు. ఇటీవల కూటమి కార్యక్రమాల్లో సైతం ఆయన ఫాలోయర్‌లా కనిపిస్తున్నారే తప్ప? రాష్ట్ర అధ్యక్షుడిగా బీజేపీ వాయిస్ వినిపించడంలో వెనకబడుతున్నారన్న అభిప్రాయం బలపడుతోందట.ఆయన ఎందుకు అలా ఉంటున్నారో తెలీక పార్టీ మిగతా నేతలు సతమతం అవుతున్నట్టు సమాచారం. కేంద్రం ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తేనో, పథకం ప్రారంభిస్తేనో తప్ప? రాష్ట్ర పార్టీకంటూ ప్రత్యేక కార్యాచరణ లేకుండా పోయిందని, అదే పెద్ద మైనస్ అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది కేడర్‌లో. రాష్ట్ర ప్రజలు ఏం కోరుకుంటున్నారో, అధికార కూటమి భాగస్వామిగా తామేం చేయాలో కూడా క్లారిటీ లేకుండా పోయిందని, ఇదంతా అధ్యక్షుడి ఉదాసీనత వల్లేనన్న చర్చ జరుగుతోందట కమలం వర్గాల్లో. ఏపీ బీజేపీ అధ్యక్షుడు స్పీడు పెంచకపోతే క్షేత్రస్థాయి బలోపేతం కావడం సంగతి తర్వాత? ఉన్న అరకొర బలం కూడా తుడిచిపెట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కార్యకర్తలు.

## సంపాదకీయం

# గాజాలో శాంతివీచిక!

రెండేళ్ల నుంచి అవిచ్ఛిన్నంగా క్షిపణులు, బాంబుల వర్షంతో కంటిమీద కునుకు లేకుండా గడిపిన గాజా ఇకపై గుండెల నిండా ఊపిరి పీల్చుకోనుంది. హమాస్%-% ఇజ్రాయెల్ యుద్ధం ఆగిపోయిందనీ, ఇరు పక్షాలూ కాల్పుల విరమణకు అంగీకరించాయనీ, శాంతి ప్రణాళికలో ఇది తొలి దశ అనీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన గమనిస్తే పూర్తిస్థాయి శాంతి స్థాపనకు మరికొంత సమయం పట్టొచ్చని స్పష్టంగానే తెలుస్తోంది. ఇంత హడావిడిగా సంధి కుదిరినట్టు ప్రకటించటం వెనక శుక్రవారం ప్రకటించబోయే నోబెల్ శాంతి బహుమతికి అర్హత సాధించటం కోసమేనని అందరికీ తెలుసు. ట్రంప్ అందుకు అర్హుడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ సిఫార్సు చేస్తున్నారు. తమ భూభాగంలోకి చొరబడి 2023 అక్టోబర్ 7న 1,100 మంది పౌరులను హతమార్చి, 251 మందిని అపహరించుకుపోయిన హమాస్ దుందుడుకు చర్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ 24 నెలల పాటు గాజాపై నిప్పుల వాన కురిపించింది. ఏ క్షిపణి ఎక్కడ పడుతుందో, ఏ బాంబు ఎవరి ప్రాణం తీస్తుందో తెలియక గాజా వాసులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. జనావాస ప్రాంతాలన్న ఇంగిత జ్ఞానం లేకుండా క్షిపణులు ప్రయోగించటం, ఆకాశాన్నంటే అపార్ట్‌మెంట్లు క్షణంలో కూలి శిథిలాల గుట్టగా మారటం ప్రపంచ ప్రజలంతా చూశారు. కనీసం ఇద్దరో ముగ్గురో మరణించని కుటుంబం లేదు. కొన్ని కుటుంబాలైతే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. మధ్యలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాలు... ఇజ్రాయెల్ ఉల్లంఘనల వల్ల పెద్దగా ఉపశమనం ఇచ్చింది లేదు. దీన్ని యుద్ధం అనడం ఇజ్రాయెల్ సాగించిన నరమేధాన్ని కప్పిపుచ్చే యత్నమే అవుతుంది. బలాబలాల్లో ఎంత వ్యత్యాసం ఉన్నా రెండు దేశాల మధ్య పరస్పరం కొన సాగే ఘర్షణల్ని యుద్ధం అంటారు. ఇక్కడ జరిగిందంతా వేరు. ఇజ్రాయెల్ లోపాయకారీ మద్దతుతో ఎన్నికల ద్వారా అధికారం చేజిక్కించుకుని గాజా ప్రజలపై పెత్తనం సాగిస్తూ, పాలస్తీనా అథారిటీని బేఖాతరు చేస్తూ వచ్చిన హమాస్ ఉన్నట్టుండి ఉగ్రవాద దాడికి పూనుకొంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల్లో అధికారిక లెక్కల ప్రకారమే 67,183 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరో 1,69,841 మంది గాయాల పాలయ్యారు. వైద్య సిబ్బంది, పాత్రికేయులన్న విచక్షణ లేకపోగా, చాలా సందర్భాల్లో వారిని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యాలు హతమార్చటం ఆధునిక చరిత్రలో కనీవినీ ఎరుగనిది. దాడులు ఆగుతాయంటున్నారు గనుక శిథిలాల తొలగింపు మొదలవుతుంది. అప్పుడు గానీ మృతుల అసలు సంఖ్య ఎంతో తెలియకపోవచ్చు. ఇప్పటికీ ఆచూకీ తెలియనివారు వేలల్లో ఉన్నారు. ఇజ్రాయెల్ ఘాతుకాల వెనక జాత్యహంకారం స్పష్టంగా కనబడుతుండగా, ఆ దుండగాన్ని ధర్మబద్ధంగా వ్యతిరేకించినవారిని యూదులపై వివక్ష ప్రదర్శిస్తున్నవారిగా జమకట్టి వేధించటం, విశ్వవిద్యాలయాల్లోకి పోలీసులు చొరబడి అరెస్టులు చేయటం ట్రంప్ నైజానికి అద్దం పడుతుంది. గాజాలో హమాస్ ఒక్కటే లేదు. పాలస్తీనా విమోచన కోసం పోరాడే సంస్థలు డజను వరకూ ఉన్నాయి. ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా వెనక్కి పోలేదు. గాజాలోనే ఒక హద్దు నిర్ణయించుకుని ఆగింది. ఇప్పుడు కుదిరిన ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఎంతవరకూ గౌరవిస్తుందో తెలియదనీ, ఒప్పందంలోని చాలా క్లాజులు అస్పష్టతతో ఉన్నా కేవలం ట్రంప్ హామీని నమ్మి సమ్మతించామనీ ఆ సంస్థల ప్రతి నిధులు చెబుతున్న తీరు గమనార్హం. ట్రంప్‌కు నోబెల్ వస్తే తప్ప ఈ ఒప్పందం సజావుగా ముందుకు పోదు. రెండో దశ చర్చల్లోనే అసలు అంశాలు ప్రస్తావనకొస్తాయి. అప్పుడు మరణమో, శరణమో పాలస్తీనా సంస్థలు తేల్చుకోక తప్పదు. ట్రంప్‌కు పురస్కారం లభిస్తే గాజా వాసులకు ఉన్నంతలో గౌరవప్రదమైన పరిష్కారం దొరకొచ్చు. రాకపోతే పరిణామాలు వేరుగా ఉండే అవకాశం ఉంది. అయితే నరమేధాన్ని కొనసాగించటం ఇక సాధ్యపడకపోవచ్చు. ఎందుకంటే హమాస్ చెరలోని బందీలంతా విడుదలయ్యారు. అటు ఇజ్రాయెల్ జైళ్లలోని పాలస్తీనా పౌరులు దాదాపు 2,000 మంది విడుదలవుతున్నారు. గాజా విషయంలో ఐక్యరాజ్య సమితిలో అమెరికా, ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోయిన కొన్ని రోజులకే ఆ రెండు దేశాలూ తమకేం పట్టనట్టు ఈ శాంతి ఒప్పందం సాధించటం ఒక వైచిత్రి.

# దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం



మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వార్త ఇటీవల జాతీయస్థాయిలో చర్చనీయాంశమైంది. ఒక కానిస్టేబుల్ పోస్టుకు 42 మంది పీహెచ్‌డీ స్కాలర్లు సహా 13,000 మంది దరఖాస్తు చేసుకోవడమే ఆ వార్త సారాంశం. ఈ అంకెలు క్షణకాలం పాటు ఆశ్చర్యం కలిగించినా, ఆ తర్వాత అవి మన మనసుల్లో ముద్రపడిపోతాయి. ఆ అంకెల గురించి తెలుసుకోవాలన్న ఆత్రుత వల్ల కాదు. అది మనకు ఏం చెప్తుందన్న ఉత్సుకత అందుకు కారణం. మన దేశంలో అత్యంత విద్యావంతులైన పీహెచ్‌డీ స్కాలర్లు కూడా ప్రాథమిక స్థాయి కొలువుల కోసం లైన్లలో నిల్చుంటున్నారు. ఇది ఏం సూచిస్తున్నది? ఇది దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ లక్షణమా? లేదా విద్య, అవకాశాల మధ్య ఉన్న అసమతుల్యతా? లేదా ప్రభుత్వ ఉద్యోగాల పట్ల మనకున్న శాశ్వత మోజుకు నిదర్శనమా? లేదా భారత శ్రామిక మార్కెట్ గురించి చెప్పలేని ఆందోళనా? అయితే, ఇది ఒక్క మధ్యప్రదేశ్ రాష్ట్రానికే పరిమితం కాదు. రాజస్థాన్‌లో 10 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు 3.7 లక్షల మంది పోటీపడ్డారు. ఏపీలో వేల పోస్టులకు లక్షల మంది పరీక్షలు రాశారు. ఇది పోలీసు శాఖకు మాత్రమే పరిమితం కాలేదు. ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఇటీవల 1,846 ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా, దరఖాస్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. స్వీపర్ అయినా కావచ్చు, ఇంజినీర్ అయినా కావచ్చు.. ఆ పోస్టు అర్హతలకు మించినవారు చాలామంది ఎగబడుతున్నారు. ఉద్యోగ భద్రత ఉండే ప్రభుత్వ కొలువు కోసం లక్షల మంది పట్టభద్రులు పోటీపడుతున్నారు. ఇవి నియామకాల్లో కనిపించే గణాంకాలు మాత్రమే కావు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ తన జనాభా సామర్థ్యాన్ని అర్థవంతమైన ఉపాధిగా మార్చుకోలేకపోతున్నదని చెప్పేందుకు నిదర్శనం. మన దేశంలో ఏటా శ్రామిక జనాభా 90 లక్షల వరకు పెరుగుతున్నది. కానీ, ఆ మేరకు ఉద్యోగ సృష్టి మాత్రం జరగడం లేదు. ఆర్థిక వ్యవస్థ వృద్ధి సాధిస్తున్నది కానీ, అందుకు తగ్గట్టుగా ఉపాధి అవకాశాలు పెరగడం లేదు. కొంతవరకు ఉపాధి సృష్టి జరుగుతున్నా, అవన్నీ అసంఘటిత రంగంలోని ఒప్పంద, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలే. ఇలాంటి కొలువుల్లో తక్కువ వేతనాలు వస్తాయన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. కరోనా మహమ్మారి కాలం ఈ అభద్రతను మరింత పెంచింది. కరోనా తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థ కోలుకున్నప్పటికీ, ఉపాధిరంగం మాత్రం ఇంకా తేరుకోలేదు. నైపుణ్యం ఉన్నవారు (చాలా తక్కువ మంది) టెక్, ఫైనాన్స్ తదితర రంగాల్లో స్థిరపడ్డారు. కానీ, గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లలో చాలామందికి ఉపాధి దొరకడం లేదు. లక్షల మంది తమ విద్యార్హతలతో సంబంధం లేని చిన్నచిన్న పనులు చేసుకుంటున్నారు. ఇంకొంతమంది జీవనోపాధి దొరక్క శ్రామికవర్గానికి పూర్తిగా దూరమయ్యారు. ఒకప్పుడు ఉద్యోగ, ఉపాధికి నిచ్చెన లాంటి విద్య.. ఇప్పుడు జీవనోపాధికి గ్యారెంటీ ఇవ్వనిదిగా మారడం బాధాకరం. పీహెచ్‌డీ చేసిన వ్యక్తి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎందుకు దరఖాస్తు చేస్తున్నాడనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలంటే జీతాన్ని కాదు, ఆ కొలువుకు ఉన్న గుర్తింపును చూడాలి. ప్రైవేటురంగంలో అస్థిరత నేపథ్యంలో దేశంలోని చాలా కుటుంబాలు ఉద్యోగ భద్రత వైపు మొగ్గుచూపుతున్నాయి. గ్రామాలు, చిన్న చిన్న పట్టణాల్లో సర్కారీ నౌకరీ అంటే జీవనోపాధి మాత్రమే కాదు, సమాజంలో గౌరవానికి అదొక చిహ్నం. పెన్షన్ లాంటి సామాజిక రక్షణలు లేకపోవడంతో ప్రైవేటు రంగంపై యువతలో ఆసక్తి తగ్గిపోతున్నది. ఎవరూ వాటిపై మక్కువ చూపడం లేదు. ఈ నేపథ్యంలో పోలీసు లేదా మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగమంటే భవిష్యత్ అనిశ్చితిని రూపుమాపే భరోసాలాగా మారిపోయింది. మన దేశంలో విద్యావ్యవస్థల నుంచి బయటికొచ్చే ప్రొడక్ట్‌కు, ఉపాధి మార్కెట్ డిమాండ్‌కు మధ్య నిర్మాణాత్మక అసమతుల్యత ఉంది. గత రెండు దశాబ్దాలుగా ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, సాధారణ డిగ్రీ లాంటి ఉన్నత విద్య కోర్సులు బాగా విస్తృతమయ్యాయి. అయితే, ఇవి మన దేశ ఉపాధిరంగంతో సరితూగడం లేదు. విద్యాసంస్థల్లో బోధించే పాఠ్యాంశాలకు, పరిశ్రమల అవసరాలకు మధ్య పొంతనే ఉండటం లేదు. ఫలితంగా మనం గ్రాడ్యుయేట్ స్థాయి ఉద్యోగాల కంటే వేగంగా గ్రాడ్యుయేట్లను సృష్టిస్తున్నాం. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఈ గ్రాడ్యుయేట్లకు ఉపాధి చూపలేకపోతున్న మార్కెట్.. వారిని తమ అర్హత కంటే తక్కువ స్థాయి ఉద్యోగాలు చేసేలా మెడలు వంచుతున్నది. ఈ అసమతుల్యత ఆర్థిక పరమైన అంశాలను మించి ప్రభావాన్ని చూపుతున్నది. నిరాశను పెంచుతున్నది. ప్రభుత్వాలపై నమ్మకాన్ని తగ్గించడమే కాకుండా, ద్వేషాన్ని పెంచుతున్నది. ఏఐ, ఆటోమేషన్ మన వ్యవస్థలోకి వేగంగా దూసుకొస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కొత్త ఉద్యోగాల సృష్టి మాత్రమే కాదు, ఏది సురక్షితమైన ఉపాధి అనేది నిర్వచించడమూ సవాలుగా మారుతున్నది. ఈ నేపథ్యంలో విద్య, పరిశ్రమలకు మధ్య వారధిగా ఉండే స్థిరమైన కార్మిక-మార్కెట్ వ్యూహం భారత్‌కు అవసరం. అత్యంత విషాదకరమైన అంశమేమిటంటే.. అత్యధిక అర్హత, ఉపాధికి సంబంధించిన ఈ కథనం సమీప భవిష్యత్తులోనూ మారకపోవచ్చు. ఒక కానిస్టేబుల్ పోస్టుకు 13 వేల మంది దరఖాస్తు చేయడాన్ని నిరాశ, నిస్పృహగా మనం చూడకూడదు. ఇది జీవనోపాధి, గుర్తింపు కోసం చేస్తున్న పోరాటానికి ప్రతీక. ఈ ఆర్థిక వ్యవస్థలోకి దూరేందుకు పట్టభద్రులైన నిరుద్యోగులు ఇంకా సర్కారీ కొలువుల కోసం దరఖాస్తులు చేసుకుంటూనే ఉన్నారనడానికి తార్కాణం.

# తాలిబన్‌లతో సఖ్యత!

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులుండరన్న నానుడి దౌత్యానికి కూడా వర్తిస్తుంది. పైకి ఏం చెబుతున్నా, ఇతరేతర ప్రత్యామ్నాయాల సాధ్యాసాధ్యాలను పరిశీలించటమనే ప్రక్రియ దౌత్యంలో నిరంతరం కొనసాగుతుంటుంది. పర్యవసానంగా ఒక్కోసారి అనూహ్య పరిణామాలు కూడా చోటుచేసుకోవచ్చు. తాలిబన్‌ల ఆధ్వర్యంలోని అఫ్గానిస్తాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీ గురువారం అయిదు రోజుల భారత సందర్శనకు రావటం అటువంటిదే. ఇది దక్షిణ, మధ్య ఆసియా భౌగోళిక రాజకీయాలను ప్రభావితం చేసే పరిణామం. ప్రపంచ దేశాల్లో రష్యా మినహా మరే దేశమూ ఇంతవరకూ అఫ్గాన్ ప్రభుత్వాన్ని లాంఛనంగా గుర్తించలేదు. మన దేశం తొలిసారి ఆ దిశగా అడుగులేస్తున్నది. అమీర్ ఖాన్ రానున్న సందర్భంగా తాలిబన్‌ను ప్రాంతీయ బృందంలోని భాగస్వామిగా గుర్తించటానికి భారత్ సిద్ధపడింది. తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించటం ఇక లాంఛన ప్రాయం. భద్రతా మండలి ఉగ్రవాదులుగా గుర్తించి ఆంక్షలు విధించిన వారిలో అమీర్ ఖాన్ ఒకరు. దానికింద ఆయన తారసపడితే అరెస్టు చేయాల్సి ఉంటుంది. భారత్ చొరవతో ఈ విషయంలో తాత్కాలికంగా మినహాయింపు లభించింది. తొలిసారి 1996లో అఫ్గాన్ తాలిబన్‌ల వశమైనప్పుడు మనకు ఎన్ని విధాల సమస్య లొచ్చాయో ఎవరూ మరిచిపోరు. సోవియెట్ దురాక్రమణను ప్రతిఘటించి పాలనాధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబన్‌లు అనేకమంది మిలిటెంట్లను కశ్మీర్‌కు తరలించారు. పర్యవసానంగా అక్కడ నెత్తురుటేర్లు పారాయి. కేంద్రంలో వాజ్‌పేయి నాయకత్వాన తొలి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక 1999లో ఉగ్రవాదులు ఖాట్మండు నుంచి న్యూఢిల్లీ వచ్చే విమానాన్ని హైజాక్ చేసి అఫ్గాన్‌లోని కాందహార్‌కు తరలించారు. ముగ్గురు ఉగ్రవాదుల్ని విడిపించుకున్నారు. ఈ చర్య వెనక నేరుగా తాలిబన్‌లు లేక పోయినా ఉగ్రవాదులు సురక్షితంగా వెళ్లటానికి సహకరించారు. తాలిబన్‌లతో చర్చలు గానీ, గుర్తింపుగానీ ఉండబోదని అప్పట్లో మన దేశం ప్రకటించింది. ఇంటా, బయటా వారు సాగిస్తున్న అరాచకాలను తీవ్రంగా ఖండించేది. ఉగ్రవాదంపై యుద్ధం పేరుతో అమెరికా 2001లో అఫ్గాన్‌ను దురాక్రమించాక ఏర్పడిన ప్రభుత్వాలకు మన దేశం మద్దతుగా నిలిచింది. 2021లో తాలిబన్‌ల పునరాగమనంతో అష్రాఫ్ ఘనీ ప్రభుత్వం పడిపోయేవరకూ మన దేశం పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టింది. రూ. 25,000 కోట్ల వ్యయంతో పార్లమెంటు భవనాన్నీ, సల్మా ఆనకట్టనూ, ఒక జాతీయ రహదారినీ నిర్మించింది. విద్యుదుత్పాదన ప్రాజెక్టులు, విద్య, వైద్యం తదితరాల్లో పాలుపంచుకుంది. ఇవన్నీ తాలిబన్‌లలో సద్భావన కలిగించటంతో పాటు పాకిస్తాన్‌తో వచ్చిన విభేదాలు కూడా వారిని భారత్‌వైపు మొగ్గేలా చేశాయి. పాక్- అఫ్గాన్ దీర్ఘకాల సంబంధాలూ, ఉజ్బెకిస్తాన్ ద్వారా సన్నిహితం కావటానికి పాక్ చేస్తున్న ప్రయత్నాలూ, చైనా వరస మంతనాలూ మన దేశంలో కూడా పునరాలోచన కలిగించాయి. మనం ముందడుగు వేయనట్టయితే ఏదోనాటికి తాలిబన్%-%పాకిస్తాన్ సంబంధాలు మెరుగుపడి, చైనా పలుకుబడి పెరిగి అది మన భద్రతకు ముప్పు కలిగించే అవకాశం కూడా ఉంటుంది. పైగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యూహాత్మకంగా కీలకమైన అఫ్గాన్‌లోని బగ్రాం వైమానిక స్థావరాన్ని తమకు అప్పగించాలని కోరుతున్నారు. ఇది కూడా మన భద్రతను ప్రశ్నార్థకం చేసే పరిణామం. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకోబట్టే తాలిబన్‌లతో సత్సంబంధాలకు మన దేశం సిద్ధపడింది. ఏ దేశానికైనా స్వీయ ప్రయోజనాలు, భద్రత అత్యంత కీలకం. ఆ తర్వాతే మిగిలిన వన్నీ. గత నాలుగేళ్లుగా మన దేశం వేలాది టన్నుల గోధుమలు, వందల టన్నుల మందులు, వ్యాక్సిన్లు, భారీ మొత్తంలో పురుగుమందులు, అత్యవసర సరుకులు పంపింది. ఇటీవల భూకంపం వచ్చినప్పుడు టెంట్లు, మందులు, దుప్పట్లు, జనరేటర్లు అందించింది. కాబూల్‌లో పూర్తిస్థాయి దౌత్య కార్యాలయం కాకపోయినా సాంకేతిక కార్యాలయాన్ని తెరిచింది. తాలిబన్ ప్రభుత్వం ఢిల్లీలో రాయబార కార్యాలయం ప్రారంభించుకోవటానికి అనుమతినిచ్చింది. ఈ అనుకూల వాతావరణంలో అఫ్గాన్‌తో సత్సంబంధాలకు ప్రయత్నించటం అనేక విధాల శుభ పరిణామం.

## సమాచార హక్కు చట్టం- పారదర్శకత

భారత ప్రజాస్వామ్య చరిత్రలో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని బలపరుస్తూ ప్రజలకు పాలనపై ప్రశ్నించే అధికారం కల్పించిన చట్టం సమాచార హక్కు చట్టం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్న మౌలిక సూత్రానికి న్యాయం చేస్తూ, ఈ చట్టం దేశ ప్రజలకు ఒక విప్లవాత్మక సాధనంగా మారింది. భారత పార్లమెంటు ఆమోదంతో రూపొందిన ఈ చట్టం 2005 జూన్ 15న రాష్ట్రపతి ఆమోదం పొందగా, 120వ రోజు అయిన అక్టోబర్ 12, 2005న దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చింది. ఆ రోజు భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఓ నూతన అధ్యాయంగా నిలిచి పోయింది. సమాచార హక్కు చట్టం పుట్టుక వెనుక ప్రజా ఉద్యమాల సుదీర్ఘ పోరాటం ఉంది. రాజస్థాన్ రాష్ట్రంలో మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ వంటి సామాజిక సంస్థలు ప్రభుత్వ ఖాతాల పారదర్శకత కోసం చేసిన పోరాటం ఈ చట్టానికి పునాది వేసింది. "ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నడుస్తుంది, కాబట్టి ప్రజలకు లెక్క చెప్పాల్సిందే" అనే నినాదంతో ప్రారంభమైన ఆ ఉద్యమం దేశవ్యాప్త చైతన్యానికి దారితీసింది. చివరికి యూపీఏ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమాచార హక్కు బిల్లును రూపొందించి పార్లమెంటులో ఆమోదింప జేసింది. ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం... ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను, బాధ్యతను పెంచడం. ప్రభుత్వ నిర్ణయాలు, ఫైళ్లు, కాంట్రాక్టులు, టెండర్లు, ఖర్చులు వంటి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా అవినీతి తగ్గించడం, ప్రజా నిధుల వినియోగాన్ని సక్రమంగా పర్యవేక్షించడానికి ప్రజలకు అవకాశం కల్పించడం దీని లక్ష్యం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) కింద పౌరులకు ఇచ్చిన మాటల స్వేచ్ఛలో భాగంగానే సుప్రీంకోర్టు సమాచార హక్కును మౌలిక హక్కుగా పరిగణించింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి పౌరుడికి ప్రభుత్వం నుండి సమాచారాన్ని అడిగే చట్టబద్ధ హక్కు ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న అన్ని సంస్థలు ప్రజలకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత వహించాలి. దరఖాస్తు లిఖిత పూర్వకంగా లేదా ఆన్‌లైన్ ద్వారా సమర్పించవచ్చు. సాధారణంగా సమాచారం ఇవ్వడానికి 30 రోజులు గడువు ఉంటే, జీవితం లేదా స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో 48 గంటల్లోపే సమాధానం ఇవ్వాలి. సమాచారం ఇవ్వడంలో జాప్యం జరిగితే లేదా నిరాకరించినట్లయితే సంబంధిత అధికారిపై రోజుకు రూ. 250 చొప్పున జరిమానా విధించే అవకాశం చట్టంలో ఉంది. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజలు దీన్ని శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, రోడ్లు, భూముల రికార్డులు, విద్యా నియామకాలు, స్థానిక సంస్థల ఖర్చులు వంటి అనేక అంశాల్లో పౌరులు సమాచారాన్ని కోరారు. అనేక అవినీతి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. మహారాష్ట్రలో భూసంబంధిత అవినీతి కేసులు, ఢిల్లీలో పాఠశాల భవనాల నిర్మాణంలో జరిగిన మోసాలు, బడ్జెట్ వినియోగాల్లో గోప్యతల ఉల్లంఘనలు ఈ చట్టం ద్వారానే బహిర్గతమయ్యాయి. ప్రజల చేతుల్లో ఈ చట్టం నిజమైన ప్రజాస్వామ్య పరికరంగా మారింది. చట్టం అమలుకు సంబంధించి కేంద్ర సమాచార కమిషన్, రాష్ట్ర సమాచార కమిషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. సమాచారం ఇవ్వని అధికారులను ప్రశ్నించడం, ప్రజల పిటిషన్లను విచారించడం వీటి బాధ్యత. తొలి కేంద్ర సమాచార కమిషనర్ వాజహత్ హబీబుల్లా కాగా, అనేక రాష్ట్రాల్లోనూ ఇలాంటి కమిషన్లు ఏర్పాటయ్యాయి. ఈ కమిషన్లు పౌరుల హక్కులను కాపాడడంలో, ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను తీసుకు రావడంలో విశేష పాత్ర పోషించాయి. 2019లో చట్టంలో జరిగిన సవరణలతో కమిషనర్ల పదవీకాలం, వేతనాల నిర్ణయాధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వబడింది. ఈ మార్పులు పారదర్శకతను బలహీన పరిచే అవకాశం ఉందన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఇంకా ప్రభావవంతమైన సాధనంగానే ఉంది. అయితే దాని వినియోగం తగ్గిపోవడం, సమాచారం ఇవ్వడంలో ఆలస్యం, కొన్నిసార్లు సమాచారం కోరిన వ్యక్తులపై దాడులు జరగడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి. సమాచార హక్కు చట్టం కేవలం ఒక చట్టం మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు. ప్రభుత్వ కార్యకలాపాలపై ప్రజల కంటిచూపును నిలబెట్టే వ్యవస్థ ఇది. ప్రజాస్వామ్యం సజీవంగా ఉండాలంటే ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని తెలుసుకొని వినియోగించాలి. అక్టోబర్ 12, 2005న భారత ప్రజాస్వామ్యం మరింత బలపడిందిబీ ప్రజల చేతిలో ఒక పెన్నుతో సత్యాన్ని వెలికితీసే శక్తి అప్పగించబడిన రోజు అది.

# గువ్వల చెరువులో రైతులు, ప్రజలతో మమేకం





ఆత్మీయ అనురాగాలతో పేరుపేరునా పలకరించి , ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.

**రామాపురం అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రామాపురం మండలం గువ్వల చెరువు లో ఆదివారం నాడు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ఆత్మీయ అనురాగాలతో పేరుపేరునా అందరినీ పలకరించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అక్కడి రైతులు, ప్రజలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పండించిన ఏ పంటలకూ గిట్టుబాటు ధరలు కూడా లేవని తెలిపారు. రైతులు కష్టాలు పడుతుంటే కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది రైతు భరోసాను ఎగ్గొట్టారని ,పాల రేట్లు కూడా తగ్గాయని వారు శ్రీకాంత్ రెడ్డి ఎదుట వాపోయారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాము తోడుగా ఉంటామని శ్రీకాంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.గ్యార్మీ ఫాతేహా కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి గువ్వలచెరువులోని శ్రీ షైక్ హాజీ హనీఫ్ అల్లుడు సయ్యద్ దస్తగిరి మరియు వైఎస్ఆర్ సిపి రాయచోటి ఐటి వింగ్ అధ్యక్షుడు షేక్ మస్తాన్ బాషాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్యార్మీ ఫాతేహా కార్యక్రమం లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. దేవుడి దయతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిలాన్,డా రమణ, మాజీ కో ఆప్షన్ ఫైరోజ్ అలీ,ఓబులేసు, ముబారక్,దర్బార్, బంకు సుబయ్య, మాబు,మస్తాన్,కొత్తపల్లె బాబు,శేఖర్,జనార్దన్ రెడ్డి,కుమార్, జూనీ తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఒక్క ఏడాదిలో జున్నూరు గ్రామ అభివృద్ధికి రూ.11.50 కోట్లు.





అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు.

**పోడూరు,అక్టోబర్ 12,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఒక్క ఏడాది కాలంలోనే జున్నూరు గ్రామంలో అభివృద్ధి పనులకు రూ. 11.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జున్నూరు గ్రామంలో ఆదివారం రూ.255 లక్షలతో వేడంగి– జున్నూరుపాలెం రహదారి, 23.10 లక్షలతో జడ్పీ పాఠశాలలో నూతన భవనం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం దిశగా అన్ని వర్గాలకు మేలు జరిగేలా పాలన అందిస్తుందన్నారు. ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. తాను మొదటిసారి 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందినప్పుడు నడవడానికి కూడా వీలులేని వేడంగి– జున్నురు పాలెం రహదారిని అభివృద్ధి చేయడం జరిగిందని, మళ్లీ నేడు రూ.255 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ రైతు పక్షపాతికగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలతో సూపర్ హిట్ అయ్యాయన్నారు. నాడు జగన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేస్తే నేడు చంద్రబాబు అభివృద్ధి సంక్షేమం దిశగా ముందుకు వెళ్తున్నారన్నారు. జీఎస్టి తగ్గింపుతో ప్రతి కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాకే అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ ,సంతోషం వచ్చిందన్నారు. పెన్షన్ సొమ్ము పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణం,తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13 వేలు అందించామన్నారు. ఆడపడుచుల కష్టాలు తీర్చేలా ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నా మన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20 వేల రూపాయలు రైతులకు అందిస్తున్నానట్లు చెప్పారు.డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామక పత్రాలు అందజేశామన్నారు. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్లు, మత్స్యకారులకు వేట నిషేధ సాయంగా రూ. 20 వేలు వంటివి అమలు చేశాం.సూపర్ సిక్స్ పథకాలు అమలు తో మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నామని మంత్రి రామానాయుడు వివరించారు .ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 12** ఘనంగా మెగా ఉచిత వైద్య శిబిరం రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ అఫీషియల్ విజిట్. నేడు స్థానిక గాంధీ రోడ్డు లోని రోటరీ కంటి ఆస్పత్రి ఆవరణంలో రోటరీ క్లబ్ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం లో పాల్గొని అఫీషియల్ విజిట్ చేసిన 3160 రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఏం కే రవీంద్ర మాట్లాడుతూ రోటరీ సంస్థల ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రొద్దుటూరు రోటరీ కంటి ఆసుపత్రి విశిష్టమైన సేవలు అందిస్తున్నదని రోటరీ అంటే సేవకు ప్రతిరూపమని నాలుగు దశాబ్దాలుగా పోలియో నిర్మూలనకు రోటరీ ఇంటర్నేషనల్ విశేషమైన కృషి కావిస్తున్నదని భారత దేశంలో పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలించబడినదని ముఖ్యంగా రోటరీ విద్యా వైద్యము పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నదని ప్రతి ఒక్కరూ రోటరీ సేవలను వినియోగించుకోవాలని రోటరీ సహకారం అందించాలని పిలుపునిచ్చారు ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించిన హెూలీ స్టిక్ హాస్పిటల్స్ బృందాన్ని వంకధార నరసింహారావును రెగ్యులర్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ వారిని జాకీర్ అహమ్మద్ వి నాగశయనం పెళ్లిరోజు జరుపుకున్న పాలగిరి ఖాదర్ బాషా దంపతులను అభినందించారు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి సెక్రెటరీ షేక్ బాబా ట్రెజరర్ దొంతు బాలాజీ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తిరుపతయ్య సెక్రెటరీ బివి రాజు ట్రెజరర్ పి వరదరాజులు రొటేరియన్స్ అందరినీ చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఈ మూడు మాసాల వ్యవధిలోనే చాలా మంచి కార్యక్రమాలను నిర్వహించి సమాజానికి రోటరీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమాజాన్ని రోటరీకి దగ్గరగా చేస్తూ రోటరీకి సమాజంలోకి విస్తృ తపరుస్తు న్నందుకు క్లబ్ నిర్వహణ చక్కగా ఉన్నందుకు సంతోషంగా ఉందని అభినందనలు తెలిపారు సిబిఐటి కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం సహకారంతో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి కృషితో సిబిఐటి నోవా రోటరాక్ట్ క్లబ్ ఈ సందర్భంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని కళాశాల యాజమాన్యానికి అధ్యాపక బృందానికి విద్యార్థులకు అభినందనలు తెలిపారు విద్యార్థులకు పిన్నులు ధరింపజేసి సిబిఐటి నోవా క్లబ్ ను ఆవిష్కరించారు పినాకిని జోన్ అసిస్టెంట్ గవర్నర్ కె.వి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరం గవర్నర్ అఫీషియల్ విజిట్ సిబిఐటి నోవా క్లబ్ ఒకే రోజు దిగ్విజయంగా నిర్వహించిన ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ మిడి టౌన్ రోటరీ క్లబ్ రోటరీ ట్రస్ట్ సహకరించిన ప్రతి ఒక్కరికి హార్దిక అభినందనలు తెలియజేశారు రోటరీ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరంలో 256 మంది వైద్య సేవలు పొంది ఉచితంగా మందులు స్వీకరించారని ఇంతటి బృహతర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంకే రవీంద్ర వేద దంపతులకు యాజమాన్యానికి అధ్యాపక బృందానికి నోవా క్లబ్ విద్యార్థులకు అభినందన చందనాలు అందజేశారు ఈ కార్యక్రమంలో గవర్నర్ సతీమణి రొటేరియన్ వేద రోటరీ ట్రస్ట్ ప్రెసిడెంట్ కోటా శివకుమార్ సెక్రటరీ ఎం వి ఎన్ ప్రభు ట్రెజరర్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి సెక్రటరీ షేక్ బాబా ట్రెజరర్ దొంతు బాలాజీ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వి తిరుపతయ్య సెక్రెటరీ బివి రాజు ట్రెజరర్ పోలంకి వరదరాజులు హెూలీ స్టిక్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ నరసింహారావు పి ఆర్ ఓ ప్రతాప్ వైద్యులు సిబ్బంది రోటరీ కంటి ఆసుపత్రి వైద్యురాలు సిబ్బంది పి డి జి సాదు గోపాలకృష్ణ రొటేరియన్స్ కొవ్వూరు రమేష్ రెడ్డి ఎమ్ సూర్యనారాయణ రెడ్డి వంకధార నరసింహారావు కే మల్లికార్జున జాకీర్ అహ్మద్ మహమ్మద్ అయూబ్ ఖాన్ పాలగిరి ఖాదర్ భాషా కొవ్వూరు రవికుమార్ రెడ్డి గుర్రం రామకృష్ణ కే రాజకుమార్ జి శ్రీధర్ శర్మ బచ్చు కిరణ్ కుమార్ మాకం సురేష్ ఇన్నర్ వీల్ క్లబ్ సోదరీమణులు భూమిరెడ్డి భారతి మల్లెల లక్ష్మీ ప్రసన్న అనురాధ ఉషారాణి మనిశయన సిబిఐటి కళాశాల అధ్యాపకులు సిబిఐటి నోవా క్లబ్ విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**చిన్నమండెం అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

## యశోద డైగ్నోస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన

**రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రాయచోటి పట్టణం చిత్తూరు రోడ్ రాజధాని హెూటల్ ఎదురుగా యశోద డైగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఈ.సతీష్ కుమార్ గారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రారంభోత్సవం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో యశోద డైగ్నోస్టిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.పేద ప్రజలు అధికంగా ఉన్న ప్రాంతం కాబట్టి తక్కువ ధరలుతో సేవలు అందించాలని కోరారు. నాణ్యమైన సేవలు అందించి ప్రజల మన్ననలును పొందాలని యాజమాన్యానికి సూచించారు.

## ప్రొద్దుటూరు మండలం బొజ్జావారిపల్లెలో ఓటు చోరీ కార్యక్రమం



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 12** ఓటర్ల హక్కుల పరిరక్షణకై ప్రతి ఇంటి వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఇర్ఫాన్ భాష. ఈ రోజు ప్రొద్దుటూరు మండలం బొజ్జావారిపల్లెలో ఓటు చోరీని అరికట్టాలని సంతకాలు సేకరించిన ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా. ఈ సందర్భంగా స్థానికులు ఘనంగా స్వాగతించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు పార్టీకి చేరుస్తానని హామి. ప్రజల స్వరం వినిపించని పాలన ఇదే అని ఇర్ఫాన్ భాష తీవ్ర వ్యాఖ్యనించారు. ప్రజాస్వామ్య విలువల కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని సంతకాల సేకరణలో భాగస్వాములయ్యారు. మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల సమస్యలు కేంద్ర నిర్లక్ష్యం కారణమని ఆరోపించారు. రాహుల్ గాంధీ, షర్మిల పిలుపుతో కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని ప్రజలకు వివరించారు ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రెటరీ అప్పపోగులు ఎల్లయ్య, గౌస్, ఖలందెర్, రమణ రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ప్రజలారా కదలి రండి.

**కలిసికట్టుగా కల్తీ మద్యాన్ని అరికడదాం- రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 12** రేపు అనగా 13వ తేదీ సోమవారం ఉదయం 09:30 గంటలకు ప్రొద్దుటూరు మునిసిపల్ ఆఫీస్ వద్ద ఉన్న గాంధీ పార్కు నుంచి జమ్మలమడుగు రోడ్డులోని ఎక్సైజ్ ఆఫీస్ వరకు ర్యాలీ కార్యక్రమానికి హాజరు కావలసినదిగా కోరుచున్నాము. ప్రజల ప్రాణాలను కాపాడటానికి చేసే ఈ శాంతియుత ర్యాలీకి కడపజిల్లా ఎస్పీ మరియు ప్రొద్దుటూరు పోలీసులు సహకరించాలని మనవి. రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి.

## కడప నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 12** కడప నియోజక వర్గంలో అనారోగ్యంతో బాధ పడుతున్న లబ్ధి దారులకు ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన 8,48,265 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు పాల్గొని, లబ్ధిదారుల చేతుల మీదగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ప్రతి అవసర సమయంలో ప్రజల పక్కన ఉండేందుకు కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రజాహిత పాలన వల్లే ఈ సహాయం తక్షణమే అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. చెక్కుల పంపిణీ ద్వారా కడప ప్రజలకు అండగా నిలిచిన సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు.

# న్యాయశాఖ మంత్రి ఫరూక్ ను కలిసిన మైనారిటీ రైట్స్ ఫోరమ్ అధికారులు




**ఆళ్లగడ్డ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మరియు న్యాయశాఖ మంత్రి వర్యులు ఎన్ ఎం .డి ఫరూఖ్ ని కలిసిన మైనారిటీ రైట్స్ ఫోరం ప్రెసిడెంట్ షేక్.దస్తగిరి మరియు అధికార ప్రతినిధి డా.షేక్ ఇబ్రహీం. మంత్రి ని కలిసి మైనారిటీ సబ్సిడీ రుణాలు, ముస్లిం పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు మరియు వక్ఫ్ బోర్డ భూముల పరిరక్షణ గురించి, వక్ఫ్ బోర్డు స్థలాల సమస్యలపై చర్చించారు. వేంపల్లె ఉర్దూ కళాశాలకు సంబంధించిన విద్యార్థినుల ప్రొటెక్షన్ మరియు కళాశాల డెవలప్మెంట్ అంశాలపై ప్రస్తావించారు. ముఖ్యంగా కడప టౌనులో అమీన్ పీర్ దర్గా ( పెద్ద దర్గా ) వక్ఫ్ బోర్డు పరిధిలో ఉంది. కావున అమీన్ పీర్ దర్గాకు సంబంధించిన ఏ ఉత్సవమైన వక్ఫ్ బోర్డు అనుమతితో జరగాలి. ఇదివరకు ఇతరులు వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా ఇష్టానుసారంగా పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాన్ని నిర్వహించి అందినంతా దోచుకుతిన్నారు. కావున వక్ఫ్ బోర్డు అధీనంలో ఉన్న పెద్ద దర్గా ( అమీన్ పీర్ దర్గా ) ఉరుసు ఉత్సవాలు బహిరంగా టెండర్లు నిర్వహించి, బహిరంగంగా టెండరు అనుమతి పొందినవారికి అనుమతి ఇచ్చి, వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని పెంచండని మైనారిటీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు షేక్. దస్తగిరి, అధికార ప్రతినిధి డా.షేక్ ఇబ్రహీం, ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జాకీర్ మౌలానా గారు మరియు ఆళ్లగడ్డ ముస్లిం జేఏసీ కన్వీనర్ బీరువాల బాషా, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అస్రఫ్ అలీఖాన్, సల్ఫియా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ సయ్యద్ అన్వర్, అల్ ఇండియా ముస్లిం సేవా సమితి చాంద్ బాష, మైనారిటీ వెల్ఫేర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం, అడ్వైజర్ మస్తాన్ వల్లి మరియు మైనారిటీ రైట్స్ ఫోరం నాయకులు షేక్. గౌసుల్లా, వెంకట రమణ పలు అంశాలపై మంత్రి గారికి విన్నవించడం జరిగింది. వెంటనే ఈ సమస్యలను పరిష్కారమిస్తామని మంత్రి ఫరూఖ్ గారు హామి ఇవ్వడం జరిగింది. మైనారిటీ మంత్రి ఫరూఖ్ కూటమి ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన వాగ్దానాలను తప్పక నేరవేస్తామని కూడా మరొక హామిని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి గారిని మైనారిటీ రైట్స్ ఫోరం వారు పూలబోకేతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పైన అసత్యాలు ప్రచారం చేయడం తగదు

నిజాయితీగా చర్చకు సిద్ధమా!




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 12** మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డికి సవాల్ విసిరిన మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపి రవీంద్ర. మీలా తెలుగు గంగ కాలువలను, అలుగు వంకలను పూడ్చినట్టు, డ్రైనేజీని పూడ్చి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయలేదు! డ్రైనేజీ పైన విగ్రహాన్ని ఏర్పాటు చేసినంత మాత్రాన ఎన్టీఆర్ విలువ తగ్గదు! పంట ఈక్రాప్ చేసేందుకు అక్టోబర్ 25వ తేదీ వరకు గడువు ఉంది. ఈక్రాప్ పూర్తయిన తర్వాత పంట నష్టం పై సర్వే చేసి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. మైదుకూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి... మీరు ఓర్వలేక పోతున్నారని. మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డికి దీటైన సమాధానం ఇచ్చిన ఏఎంసీ చైర్మన్ ఏపీ రవీంద్ర.

## డాక్టర్ గడియారం వేంకటశేష శాస్త్రి విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 12** ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని వైఎంఆర్ కాలనీ మున్సిపల్ పార్క్ నందు శ్రీ శివభారతి విద్యాపీఠము నిర్వాహకుల వారి ఆధ్వర్యంలో గ్రంథకర్త,మహాకవి,శతావధాని శ్రీ శివభారతం మహా కావ్యము గ్రంథ రచయిత శ్రీ డాక్టర్ గడియారం వేంకటశేష శాస్త్రి విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,శివభారతి విద్యా పీఠము చైర్మన్ శ్రీ గడియారం నాగేశ్వర శాస్త్రి,శివ భారతి విద్యాపీఠము సెక్రెటరీ శ్రీ గడియారం వేంకటశేష శర్మ ప్రాసమణి బిరుదాంకితులు శ్రీ అన్నదాత సుబ్రమణ్య శర్మ ,ఉపాధ్యాయుల సంఘం నాయకులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి,ప్రముఖ వాణిజ్య వేత్త కామరాజు దండపాణి,విశ్రాంత ప్రధానోపాధ్యయులు మారెళ్ళ మల్లికార్జున రావు,జమ్మలమడుగు గడియారం సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ యం.ఎల్.నారాయణ రెడ్డి ,కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి ,ప్రజా ప్రతినిధులు, పండితులు ,ప్రజలు పాల్గొన్నారు.

## కుమారుడి వివాహానికి సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, తన కుమారుడు వేగేశన రాకేష్ వర్మ వివాహ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని స్వయంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కి వివాహ ఆహ్వాన పత్రికలను అందజేసి, సాదరంగా ఆహ్వానం తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ని సీఎం చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ముఖ్యమంత్రితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై కూడా సీఎం తో చర్చించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి తమ కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారని ఎమ్మెల్యే చెప్పారు. రాబోయే రోజుల్లో వివాహ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,అక్టోబర్ 12 :** మండల పరిధిలోని చీరవల్లి గ్రామ జెడ్పీహెచ్ పాఠశాల లో శనివారం 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరి కొకరు యోగక్షేమాలు తెలుసుకొని,చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.చదివిన బడి,పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ,చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ సదర్భంగా వారికి పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడడం జరిగింది.20 సంవత్సరాల తర్వాత అందరం కలుసుకోవడం అనేది చాలా సంతోషం కరంగా ఉందని అదే విధంగా 2006లో 10వ తరగతి చదివిన విద్యార్థులందరూ ఒక్కొక్కరు మంచి స్థాయిలోకి వెళ్లారని అదే విధంగా ఇంకా ఉన్న స్థాయిలకు వెళ్లాలని మేము ఎప్పుడూ మీకు అన్ని విధాలుగా తోడుగా ఒక తండ్రి వలె ఒక తల్లి వలే తోడుగా ఉంటామని ఆ ఉపాధ్యాయులు చెప్పారు. అదేవిధంగా ఆ విద్యార్థులందరూ మీ సపోర్ట్ మాకు ఎప్పుడూ ఉండాలని మేము కోరుకుంటున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 2006 ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం బాపట్లలో కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో



**బాపట్ల అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీ ఆర్ యస్) కార్యక్రమం ఈ రోజు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్., ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి అర్జీలపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించనున్నారు.జిల్లా కలెక్టరేట్‌తో పాటు ప్రతి రెవెన్యూ డివిజన్‌లో, మండల తహశీల్దార్ల కార్యాలయాలలో తహశీల్దార్లు, ఎంపీడీఓలు ప్రజల నుండి అర్జీలను స్వీకరించనున్నారు.ప్రజలు అందజేసిన అర్జీలు పరిష్కారానికి నోచుకోకపోయినా లేదా తమ ఫిర్యాదుల స్థితి తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని, అలాగే మీకోసం డాట్ ఏపీ గవర్నమెంట్ డాట్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అర్జీలు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.





**శిరివెళ్ల అక్టోబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలం నరసాపురం సమీపంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన ముకుం దాపురం సంజీవరాయుని కుమారుడు టీవీ 9 ప్రసాద్ తమ్ముని వివాహ కార్యక్ర మానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై నూతన నూతన వధూవరు లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో సిరివెళ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ స్టేట్ వారియర్ సభ్యులు ఉల్లి సుబ్బయ్య మరియు కేసి కెనాల్ డబ్ల్యూ సి చైర్మన్ చిలకల రాము పుల్లయ్య, మెట్ల భాస్కర్ వారితోపాటు సిరివెళ్ల మండల మైనారిటీ నాయకులు జక్రియ బ్రదర్స్ వీరితోపాటు సిరివెళ్ల టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉల్లి ప్రసాద్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను కార్య నిర్వాహకులు బ్యాండ్ వాయిద్యాలే కాకుండా ఇతర వాయిద్యాలతో స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలు వేద మంత్రాల మధ్య జరిగిన వివాహ వేడుకలకు రాజకీయ నాయకులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పలు రకాలైన వంటకాలతో మంచి ఆతిథ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతో షాలతో పిల్లాపాపలతో ఆదర్శ దంపతులుగా నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తూ ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమ లో బంధుమిత్రులు స్నేహితులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో బైక్ ఢీ

- ముగ్గురికి తీవ్ర గాయాలు
- శ్రీకాకుళం రిమ్స్ కు తరలింపు



**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలం లోలుగు మలుపు వద్ద ఆదివారం నాడు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పొందూరు నుండి చిలకపాలెం వైపు ప్రయాణికులను తీసుకుని పొందూరు కు చెందిన ఆటో డ్రైవర్ దొరడ్ల డీన్ వెళ్తున్నారు. అదే సమయంలో లోలుగు గ్రామానికి చెందిన లోలుగు హరికృష్ణ (26) , చోళ ప్రసాద్ (24) లోలుగు వైపు వస్తున్నారు. ఈ సమయంలో లోలుగు మలుపు వద్ద ఆటో ,బైక్ ఒకదానికి ఒకటి ఢీ కొట్టాయి. దీంతో ఆటో లో ఉన్న ఒక ప్రయాణికుడికి, బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలైయ్యాయి. ఈ సమాచారం తెలిసిన స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సాటి ప్రయాణికులను ప్రధానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాయపడిన వ్యక్తులను చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ఉక్కుపాదం

› జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఐపీఎస్

గడచిన నెలలోనే 1200 మందిపై కేసులు నమోదు డ్రోన్‌ల ద్వారా నిఘా




**బాపట్ల అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ హెచ్చరించారు. ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు విస్తృత నిఘా చర్యలు చేపట్టి, గడచిన నెలరోజుల్లో 1200 మందికిపైగా వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.ఎస్పీ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరాలకు ప్రధాన కారణమని, దీని వల్ల మహిళలకు, సాధారణ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. చిన్న విషయాలకే మద్యం మత్తులో ఘోర నేరాలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.మహిళ భద్రత, నేర నియంత్రణ ప్రధాన లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా డ్రోన్‌ల సహాయంతో నిఘా కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా వాడరేవు, రామాపురం, సూర్యలంక వంటి బీచ్‌ల వద్ద శని, ఆదివారాల్లో విహారయాత్రలకు వచ్చే ప్రజల భద్రత కోసం పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఉన్న ప్రదేశాలపై దృష్టి సారించి, మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.జిల్లా ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవన, చట్టవ్యతిరేక చర్యల గురించి సమాచారం ఉంటే వెంటనే 112 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.జనాలు తమ వంతు సహకారం అందిస్తేనే నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని ఎస్పీ ఉమామహేశ్వర్ అభిప్రాయపడ్డారు.

## నేడు విద్యుత్ అదాలత్

- విద్యుత్ వినియోగదారుల సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం కొరకు కార్యక్రమం
- విద్యుత్ శాఖ ఏ.డి శ్రీనివాస్,మండల ఏ.ఈ సుధీర్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఎచ్చెర్ల సబ్‌డివిజన్, పొందూరు మండలం విద్యుత్ వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరించుటకు సోమవారం నాడు విద్యుత్ అదాలత్ నిర్వహించబడునని ఎచ్చెర్ల సబ్ డివిజన్ , ఏ.డి శ్రీనివాస్ ,పొందూరు మండల ఏ .ఈ సుధీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.పొందూరు సహాయ ఇంజనీర్ కార్యాలయం , విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విరిగిన / వంగిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో (డి.టి.ఆర్) లోపాలు (తక్కువ వోల్టేజ్ సమస్యలు, అధిక లోడ్ ట్రాన్స్ఫార్మర్), లాంగ్ స్పాన్ లైన్లు, సడలిన వైర్లు,అసాధారణంగా అధిక వినియోగం, ఆధార్ లింక్ లేదా డిసెండింగ్ సమస్యలు, దెబ్బతిన్న క్రాస్ ఆర్మ్స్, లైన్లు లేదా ట్రాన్స్ఫార్మర్ నిర్మాణాలు,సేవలను అందించడానికి లంచం డిమాండ్ చేయడం మొదలైన ఫిర్యాదులు స్వీకరించబడునన్నారు.ప్రజలు తమ ఫిర్యాదులను ఈ విద్యుత్ అదాలత్‌లో సమర్పించాలని సూచించారు. స్వీకరించిన ఫిర్యాదులను నిర్ణీత గడువులో పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# టాక్ ఆఫ్ ది టౌన్ ముని రామ్ రెడ్డి కి లైఫ్ టైం అచివ్మెంట్ అవార్డు

**– అభినందించి శుభాకాంక్షలు తెలిపిన పలువురు హిందూ బంధువులు,మిత్రులు అభిమానులు**




**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుపతి మహతి ఆడిటోరియంలో ఆదివారం వే ఫౌండేషన్ వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జరిగాయి. ఫౌండర్ పైడి అంకయ్య ఆధ్వర్యంలో భారతీయ హైందవ సంస్కృతి,సంప్రదాయాన్ని నేటి యువత కోసం ఆవిష్కరిస్తూ, నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు పాల్గొన్న ప్రముఖ అతిథులను, ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి . ప్రతీ ప్రదర్శనకు సభికులు కరతాళ ధ్వనులతో మహతి మార్మోగింది. అనంతరం తెలుగు రాష్ట్రాల నుంచి వే ఫౌండేషన్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్ధంగా, సమాజ సేవకులను గుర్తించి పలువురికి వివిధ రకాల అవార్డులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ శక్తి పీఠాదీశ్వరి శ్రీ రమ్యానంద భారతీ స్వామిని మరియు ఏ. పి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి రావు,రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ రమేష్ నాథ్ తదితర ప్రముఖులు హాజరైనారు.సందర్భంగా రీచ్ గ్లోబల్ పౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ గారిచే టాక్ ఆఫ్ ది టౌన్ ఎడిటర్ , హిందూ విలేకరుల సమితి రాష్ట్ర అధ్యక్షులు మునిరామ్ రెడ్డి సమాజం పట్ల ,హిందూ ధర్మం కోసం చేస్తున్న సేవలకు గుర్తించి, ఘనంగా సన్మానం చేసి. లైఫ్ టైం అచివ్మెంట్ అవార్డు ప్రదానం ,మెమెంటో అందజేసి ఆయన చేసి అభినందించారు.కార్యక్రమం అనంతరం కూడా గ్లోబల్ పౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ , ప్రత్యేకంగా కలిసి పోటో తీసుకున్న సందర్భంగా అనంతరం కూడా అభి నందించారు.ఈ సందర్భంగా వే ఫౌండేషన్ లైఫ్ టైం అచివ్మెంట్ అవార్డు గ్రహీత మునిరామ్ రెడ్డి మాట్లాడుతూ వే ఫౌండేషన్ కార్యక్రమాలు చాలా అద్భుతంగా చేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యంవాదాలు తెలిపారు.అదే విధంగా మన రీచ్ గ్లోబల్ పౌండేషన్ చైర్మన్ రమేష్ నాథ్ గారు తిరుచానూరు నక్కల కాలనీ దత్తత కోవడం చాలా అభినందనీయమని వారికి వారే సాటి అని అన్నారు.ఈ రోజు ఇంత గొప్ప వ్యక్తులు చేత అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని , శ్రీ పద్మావతి అమ్మవారి అనుగ్రహంతో ,నా తల్లిదండ్రులు నేర్పిన సంస్కారంతో, దేశం కోసం ధర్మం కోసం నిలబడే నేను. ఈ అవార్డు మరింత బాధ్యత పెంచిందని అన్నారు.అనంతరం మునిరామ్ రెడ్డి ని పలువురు కలిసి, మీరు చేస్తున్న సేవలకు నేడు నిజమైన గుర్తింపు, గౌరవం లభించిందని ,హిందూ బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రంలోని పలువురు వివిధ రంగాల ప్రముఖులు,మీడియా సంస్థలు,వే ఫౌండేషన్ ప్రతినిధులు ,కళాకారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పామిడిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు..

**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో ఆర్ఎస్ఎస్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పామిడి నగరంలో ఆర్ఎస్ఎస్ తోటి విజయదశమి ఉత్సవం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ విజయదశ ఉత్సవాలు దేశవ్యాప్తంగా 75 వేల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగా పామిడి పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆర్ఎస్ఎస్ అఖిలభారత అధికారి ఏలే శ్యాం కుమార్ మాట్లాడుతూ ఈ 100 సంవత్సరాల సందర్భంగా ప్రజల్లో దేశభక్తిని పెంచే పని, హిందువుల్లో చైతన్యాన్ని మరియు ఐక్యతను నిర్మాణం చేసి పని ఆర్ఎస్ఎస్ చేస్తుంది. ఈ శతాబ్ది వేడుకలు 2025 దసరా నుంచి ప్రారంభమై 2026 విజయదశమి వరకు కొనసాగుతాయి. 8 రకాల కార్యక్రమాలతో సమాజంలో ఉండేటువంటి ప్రముఖులు మహిళలు యువత హిందూ సమాజం లోని అన్ని వర్గాల వాళ్ళు భాగస్వాములయ్యే విధంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ శతాబ్ది వేడుకలలో పంచ పరివర్తన పేరుతోటి సమాజానికి ఆర్ఎస్ఎస్ పిలుపునిస్తున్నది. 1.సామాజిక సమరసత పాటించడం 2. భారత కుటుంబ జీవన విలువలను పరిరక్షించుకోవడం.3. పర్యావరణాన్ని నీటిని సంరక్షించుకోవడం 4. స్వదేశీ ఉత్పత్తులు ఉపయోగించడం 5. ప్రతి పౌరుడు విధిగా తన కర్తవ్యాన్ని పాటించడం. ఈ ఐదు రకాల విషయాలని పంచ పరివర్తన పేరుతోటి సామాజిక పరివర్తనకి ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్త పిలుపునిస్తున్నది. పామిడి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు గణవేష్ ధరించి పాల్గొన్నారు. పామిడి పట్టణంలో హిందూ బంధువులు, మాతృమూర్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# దీపావళి కి ముందే విద్యుత్ కాంతి వెలుగులు:

**శిరివెళ్ల అక్టోబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్** 15 స్తంభాలకు పైగా నూతన విద్యుత్ బల్బులు: గ్రామ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప:శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయతీలో సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప అది వారం విద్యుత్ స్తంభాలను తనిఖీ చేసి చెడిపోయిన విద్యుత్ ఎల్ఈడి బల్బులకు మరమ్మత్తులు చేయించి పనికిరాని ఎల్ఈడి బల్బులను తీసివేసి నూతన బల్బులను వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గుర్రప్ప లు అన్నారు. గ్రామంలోని మెయిన్ బజారు లో మరియు ఎస్సీ కాలనీ మరియు బీసీ కాలనీలలో, వీధి దీపాలను తనిఖీ చేసి నూతన ఎల్ఈడి బల్బులను వేయడంతో దీపావళికి పండుగ వారం రోజుల ముందే దీపావళి వెలుతురుగా ఉందని గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ లోని పలు వార్డులలో వీధుల లో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ బల్బులు కేబుల్ తదితర మరమ్మత్తు సమస్యలు ఎదురు కావడంతో దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు వారం రోజులు ముందే విద్యుత్ వెలుగులు గ్రామంలో విరజిమ్మే లా తక్షణ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ డి గుర్రప్ప పేర్కొన్నారు.గ్రామపంచాయతీ నిధులు లేకున్నా సొంతనిధుల తో గ్రామ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని వీధులలో విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా డి హుస్సేన్ బి గుర్రప్ప మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రతి వాడ ప్రతి వీధిలో చివరి గడప వరకు విద్యుత్ వెలుగులు విరజిమ్మేళ తక్షణ చర్యలు చేపట్టి నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న వాతావర ణంలో మార్పు సంబంధించి నందున క్రిమి కీటకాలు విషసర్పాల సంచారం అధికంగా ఉంటుందని గ్రామ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించి చెత్తా చెదారం నివాస ప్రాంతాల్లో నిలువ ఉండకుండా అప్రమత్తంగా జాగ్రత్తగా ఉంటూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య మెలకు వలను పాటించాలని సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం మనోహర్, సీనియర్ నేత వంకదార పెద్ద సుబ్బు సత్యనారాయణ, ఇతర వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని మనస్థాపానికి గుర్రై ఇద్దరు మహిళల ఆత్మహత్యాయత్నం...

**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్)** సోషల్ మీడియా లో అసభ్యంగా పోస్టులు పెట్టడంతో మనస్తాపానికి గుర్రై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నెల్లూరులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే . నెల్లూరు పడారు పల్లెకు చెందిన వాణి స్వప్న ఇద్దరు వేదాయపాలెం, పొదలకూరు రోడ్డులోని జడ్పీ హైస్కూల్ ప్రాంతంలో బ్యూటీ పార్లర్ నడుపుకొంటున్నారు. వేదాయ పాలెం పావని ప్లాజాలో నివాసముంటున్న వరకూటి వెంకటేశ్వరరెడ్డి, వరకూటి సుజాతమ్మ వీరితో కుటుంబసభ్యులకంటే ఎక్కువగా ప్రేమగా ఉండేవారు.. ఆర్థిక లావాదేవీలకారణంగా వాణి కి, వరకూటి వెంకటేశ్వరరెడ్డి, సుజాతమ్మ మధ్య గొడవలు ప్రారంభం అయినట్లు తెలిసింది.. వాణి ,సుజాతమ్మ దగ్గర తీసుకున్న డబ్బులు ఇవ్వక పోవడతో శనివారం వరకూటి వెంకటేశ్వర రెడ్డి, సుజాతమ్మ కలసి వాణి పై వేదాయపాలెం 5 వ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఇద్దరిని సి ఐ మందలించి పంపారు. శనివారం సాయంత్రం వరకూటి వెంకటేశ్వర రెడ్డి, సుజాతమ్మ ఫేస్ బుక్, సోషల్ మీడియాలో వాణి, స్వప్న లు బ్యూటీ పార్లర్ తో పాటు మసాజ్ సెంటర్ నడుపుతున్నట్లు, అసభ్యకరంగా పోస్టులు పెట్టడంతో మనస్తాపానికి గుర్రై వాణి, స్వప్న ఇద్దరు ఆత్మ హత్యకు పాల్పడ్డారు. వారిద్దరిని కుటుంబసభ్యులు నెల్లూరు లోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు .వైద్యశాలలో చికిత్సపొందుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వాణి, స్వప్న ఆత్మహత్యకు కారణం అక్రమంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కారణమని వరకూటి వెంకటేశ్వరరెడ్డి, సుజాతమ్మ లను వెంటనే అరెస్ట్ చేయాలని కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. వాణి , స్వప్న లకు ఏమిజరిగినా వెంకటేశ్వరరెడ్డి, సుజాతమ్మే కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు.



## సుంకులమ్మ దేవాలయ నిర్మాణానిక రెండు లక్షలు విరాళం



**నందవరం అక్టోబర్ 12(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని ముగతి గ్రామం లో శ్రీ సుంకులమ్మ దేవాలయ నిర్మాణానికి గొల్ల. భీమ్ రెడ్డి కుమారుడు రంగారెడ్డి రెండు లక్షలు విరాళాన్ని ఆదివారం గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈరన్న గౌడు,సోమ శంకర్ రెడ్డి,విరుపాక్షి రెడ్డి,భార్గవ్ యాదవ్,రాఘవరెడ్డి, ఉరుకుందురెడ్డి, సోమేశ్, తారకరాముడు, సోమనాథ్,నాగిరెడ్డి,హనుమంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు: హమాలీలకు రూ.8వేల పెన్షన్ ఇవ్వాలి'



**ఎమ్మిగనూరు అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ):** పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో ఆదివారం సూపర్వైజర్ ఎర్రిస్వామికి వినతిపత్రం అందజేశారు.ఐఎఫ్టీయు జిల్లా కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ హమాలీలకు ఏడాదికి 2 జతలు యూనిఫామ్ లు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన హమాలీలకు పెన్షన్ రూ.8 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల లక్ష్మీనారాయణ లక్ష్మీదేవి కుమార్తె పూజిత మల్లె పెళ్లి వేడుకలలో

మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి ( ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్,13** రాయచోటి కే జి ఎస్ ఫంక్షన్ హాల్లో లక్కిరెడ్డిపల్లె మండలంలో దీన్నేపాడు గ్రామం మల్లెలలా లక్ష్మీనారాయణ (కుమార్తె ) పూజిత మల్లె పెళ్లి కి వేడుకల్లో హాజరైన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు దీన్నేపాటి గజేంద్ర రెడ్డి, రాయచోటి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డి , ఎంపీటీసీ సుబ్బరాయుడు, ఉప సర్పంచ్ షేక్ మహ్మద్ రఫీ, కోనంపేట మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, కుతలోల వెంకటరమణ , బాబు , కుంచపు రామాంజనేయులు ,ఏటూరి శ్రీనివాసులు, షేక్ బాబ్జి, పటాన్ మస్తాన్, చిట్టిబోయిన మోహన్ బాబు, చుక్కా రాంబాబు, కమిటి అంజి, జింకా రమేష్, దిన్నెపాడు రమేష్,చుక్కా రఘు రామ, చుక్కా మదన్, ,ఏటూరి హేమంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## బైలుప్పల షఫీయుల్లాకు గౌరవ డాక్టరేట్ పురస్కారం




**ఎమ్మిగనూరు అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి సామాజిక సంఘసేవకుల డాక్టరేట్ అవార్డు ప్రధాన కార్యక్రమం జాతీయస్థాయిలో వివిధ రంగాలలో సామాజిక సేవారంగంలో, జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అనేకమంది నిష్ణాతులైన సేవకులకు, డాక్టరేట్ పురస్కారం నందు 35 సంవత్సరాల సుదీర్ఘ సామాజిక సేవలో అనేక సాంఘిక, సంక్షేమ సంస్కృతిక, ప్రజాహిత, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, కార్యక్రమాలు నిర్వహించిన సంఘ సేవకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, కర్నూలు జిల్లా వాస్తవ్యులు, సామాజిక సంఘ సేవకులు, బైలుపల షఫీయుల్లా కి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జ్ఞాన్వెల్ పుదుచ్చేరి ఐఏఎస్ ఆఫీసర్, పుదుచ్చేరి వైస్ ఛాన్సర్, వెంకటేశన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంపత్ కుమార్ పుదుచ్చేరి సిటీ కమిషనర్ రాజారాం, ముఖ్య అతిథులుగా పాల్గొనీ, ఈరోజు పుదుచ్చేరి నగరం నందలీ, కంబన్ ఆడిటోరియం నందు ఈరోజు ఉదయం వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన, సామాజిక, ప్రజా సేవకుల, సమావేశంలో డాక్టరేట్ పురస్కారం అందజేశారు.

## ఆపద్బాంధవుడికి అపురూప జన్మదిన శుభాకాంక్షలు..



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు..** గెట్ కృష్ణారెడ్డి.. గార్లదిన్నె ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన అభిమానులు గేట్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ సాగారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి జీవితాలలో కామదేనువలె నిత్యం ప్రజల కష్టాలు తెలుసుకుంటూ విద్య వైద్య ఆరోగ్యం పలు శుభకార్యాలకు ఆర్థిక సహాయం అందిస్తూ బడుగు బలహీన వర్గాలకు నేనున్నానంటూ మనోధైర్యం కల్పిస్తూ ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన ఒదిగి ఉన్నటువంటి లక్షణాలు కలిగినటువంటి నాయకుడు మరి అందరు ఆరాధ్య అభిమాన నాయకుడు ముంటిమడు కేశవరెడ్డి పుట్టినరోజు వేడుకలను ప్రజల మధ్య నిర్వహించుకోవడం ఎంతో శుభ సంతోషకరమైనటువంటి విషయమని వారు తెలియజేస్తూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం ప్రెసిడెంట్ మహేష్ గురవ రఘునందన పవన్ కుమార్ ఆచారి మహమ్మద్ రఫీ సురేష్ జిలాన్ భాష శంకర్ కేశవరెడ్డి అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో పలువురుటిడిపి నాయకులను పరామర్శించిన మంత్రి



**రామాపురం అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు అంజనా రెడ్డిని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. మండలానికి చెందిన అంజనా రెడ్డి అనారోగ్యంతో ఇటీవల ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకొని ఆదివారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆంజనేయ రెడ్డి గృహానికి వెళ్లి పరామర్శించికుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం సరస్వతి పల్లె గ్రామంలోని రాజంపేట పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షు లు గడికోట భాస్కర్ రెడ్డి తేనీటి విందులో పాల్గొని పొన్నాలు వారి నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి కుప్పం నియోజకవర్గం పరిశీలకుడు గాజులు ఖాదర్ బాషా సరస్వతి పల్లి సింగల్ విండో అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి కొలిమి వాండ్లపల్లె డైరెక్టర్ సహదేవరెడ్డి అర్చన విద్యా సంస్థల అధినేత మదన్ మోహన్ రెడ్డి మండల నాయకులు విశ్వనాథరెడ్డి, దేవదర్శన్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, పట్టాభిరెడ్డి, బీసీ నాయకుడు రమణయ్య యాదవ్, శివారెడ్డి, ఎస్సీ ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సభ్యు లు వెంకటరమణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా టిడిపి కూటమి పార్టీలు రాష్ట్రానికి పట్టిన రాహు కేతువులు

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**బద్వేల్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్)** అటు వైకాపా ఇటు టిడిపి కూటమి పార్టీలు రాష్ట్రానికి రాహుకేతువులుగా దాపురించాయని దొందూ దొందే యని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం బద్వేలు లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అప్పుల అరాచక మద్య గంజాయి డ్రగ్ ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేసిందన్నారు. ప్రస్తుతం టిడిపి కూటమి పాలనలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైందని తులసి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. నానాటికి తీసి కట్టు నాగం బట్లు అన్నట్లు శాంతి భద్రతలు రోజురోజుకు క్షీణిస్తున్నాయి. ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ పథకాల కింద 6400 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి కానీ ఇటీవల కేవలం 400 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేయడం జరిగింది. ఇవ్వాల్సింది కొండంత ఇచ్చింది గోరంత దీనివలన అటు కళాశాల యాజమాన్యాలు ఇటు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక ,కరెంటు బిల్లులు కట్టలేక, కళాశాలను నిర్వహించలేక కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పడుతున్నాయి .ఫీజు కడితేనే సర్టిఫికెట్ ఇస్తామని విద్యార్థుల మీద ఒత్తిడి తెస్తున్నాయి. దీనివలన విద్యార్థులు పై చదువులకు పోలేక ఉద్యోగాన్వేషణ చేయలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొత్తం పెండింగ్ బకాయిలు 6400 కోట్ల రూపాయలను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదు. మిర్చి ,పొగాకు ,మామిడి, చీని ,అరటి ,టమోటా, ఉల్లి పసుపు ,బంతిపూలు ఇలా ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు అడిగే వారు లేరు. కొనేవారు లేరు. ఈ పరిస్థితుల్లో మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి కానీ రోమ్ నగరం తగలబడి పోతూ ఉంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నట్లుంది కూటమి ప్రభుత్వ వైఖరి మాటలు తప్ప చేతలు లేవు .ఎక్కడ ఏ పంటను కొనింది లేదు. మరొకవైపు యూరియా కొరత .ఇంకొక వైపు రసాయనిక ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఈడ్చని సేద్యం బాగుపడవు కాంగ్రెస్ పాలనలో వ్యవసాయము పండుగ అనే వాతావరణం ఉండేది. కానీ నేడు దండుగ అనే వాతావరణం ఏర్పడింది .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ఇంట్రవెన్షన్స్ స్కీమ్ ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి నానాటికి తీసి కట్టు నాగం బట్లు అన్నట్లు తయారైంది. ఎక్కడ చూసినా హింసాత్మక సంఘటనలే. ఇటీవల ప్రొద్దుటూరులో తల్లిని గొంతు కోసి చంపిన తనయుడు. విజయవాడలో పిన్నిని చంపి ముక్కలుగా కోసి మురుగు కాలువలో పడేసిన వైనం. దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి కర్రల సమరంలో ఇద్దరు మృతి , వందమందికి పైగా గాయపడ్డారు. బాపట్ల జిల్లాలో మద్యం మత్తులో తల్లిని చంపిన కొడుకు, ప్రొద్దుటూరులో వడ్డీ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి హత్య, మదనపల్లెలో మద్యం మత్తులో తల్లి స్కూలుకు పోయే బిడ్డలను సంగటి కర్రతో బాధడం ,వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఇలాంటి వార్తలు నిత్య కృత్యమయ్యాయి .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర, సంతోషాంధ్ర అనే పడికట్టు పదాలు మానుకొని విద్యారంగం మీద, వ్యవసాయ రంగం మీద ,శాంతి భద్రత మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుతరాజు ,బద్వేలు పట్టణ అధ్యక్షులు పగడాల నరసింహ ,బద్వేలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరాజు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న , ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి కుటుంబం యాక్సిడెంట్ లో చనిపోయిన కుటుంబానికి బి వి ఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

బివిఎస్ పత్తికొండ తాలూకా అధ్యక్షుడు మహేందర్ నాయుడు



**ప్రజా జ్యోతి పత్తి కొండ** బివిఎస్ పత్తికొండ తాలూకా అధ్యక్షుడు మహేందర్ నాయుడు ఆదేశాల మేరకు బోయ వాల్మీకి సమితి బివిఎస్ క్రిష్ణగిరి మండల కార్యదర్శి మధుసూదన్ నాయుడు ఆధ్వర్యంలో పోతుగల్లు గ్రామం దాసరి మహేష్ ఆయన కుమారుడు శ్రీనివాసులు ఒకటి కుటుంబంలో మృతి చెందడంతో బాధాకర విషయం బివిఎస్ వాల్మీకి సంఘం తరపున దాసరి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ బీవీస్ సంఘం వాల్మీకుల సమస్యల కోసమే కాదు కులం మతం సంబంధం లేకుండా ఎవరికి ఏ సమస్య వచ్చినా బివిఎస్ బృందం సాయం చేయడానికి ముందుంటుందని వారన్నారు, గతంలో కృష్ణగిరి మండలం బోయ బొంతిరల్ల లో హరిజిన గాడిదల రంగన్నకు చేతికొచ్చిన కంది పంట కాలిపోవడం వలన బి వి ఎస్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. బివిఎస్ బృందం వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ వాల్మీకుల సమస్యల కొరకు నిరంతరం పోరాడుతూనే కుల మతం లేకుండా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలకు అండగా బీవీఎస్ నిలబడుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో శివకృష్ణ,మధు, మదిలేటి, నాగరాజు,మహేంద్ర, బజారి రామాంజి,అనిల్,పెద్ద బజారి తదితరులు పాల్గొన్నారు

## టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా.శ్రీనివాసరావు కు ఘనంగా సన్మానం చేసిన ఏపీ

ఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ జి.నాగముని.




**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబరు 12** కర్నూలు పట్టణంలోని, స్టేట్ గెస్ట్ హౌస్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు-పల్లా.శ్రీనివాసరావుకు ఏపీ ఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్ జి.నాగముని శాలువా కప్పి, స్వాగతం పలికి, మరియు ఘనంగా ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి,నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, కర్నూలు కుడా చైర్మన్-సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అనారోగ్యంతో బాధపడుతున్న నాయకులను పరామర్శించిన మంత్రి మండిపల్లి




**రామాపురం అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** మండలంలోని హసనాపురం పంచాయతీ హరిజనవాడ కు చెందిన టిడిపి కార్యకర్త మండిపల్లి రాముడన్న వీరాభిమాని ఆటో ఇరగయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆదివారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఇరగయ్య ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం హసనాపురం పంచాయతీ ఎర్రంగి వాండ్ల పల్లెలో మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి అనారోగ్యంతో బాధపడుతు విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, సహదేవ రెడ్డి, దేవదర్శన రెడ్డి, రామకృష్ణ గౌడ్, భువన వెంకటరామిరెడ్డి, మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ , పక్కిరా రెడ్డి, అల్లా బకాష్, రమేష్ రెడ్డి, అన్నయ్య ,అజమ్, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.




**ఎమ్మిగనూరు అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** పట్టణంలోని స్థానిక స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి తనయుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి 59వ జన్మదిన వేడుకలు నియోజకవర్గ నాయకులు ప్రజల మధ్య ఘనంగా జరిగాయి. నందవరం మండలం నాగలదిన్నె గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు పీవీ.రాజేష్ శెట్టి నడిపి రాముడు, ఈరన్న రెడ్డి , నాగప్పలు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ శుభాకాంక్షలు తెలియజెశారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు రాజకీయ నాయకులు మండల ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ సీనియర్ కార్యకర్త కు మంత్రి మండిపల్లి ఆత్మీయ పలకరింపు



**రామాపురం అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రామాపురం పట్టణంలో ఉన్న టిడిపి సీనియర్ కార్యకర్త కిరాణా షాపు దగ్గర ఆగి ఆత్మీయంగా పలకరించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

## కామ్రేడ్ ఎం. ఎన్. నాయుడు గారికి ఏఐటీయూసీ తరపున నివాళి



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 12(ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఎం.ఎన్. నాయుడు గారు ఈరోజు ఉదయం మృతి చెందడం అత్యంత బాధాకరమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్ తెలిపారు.ఆదివారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ నాయుడు గారు బతికినంతకాలం నిబద్ధతతో ఉద్యమాల్లో పాల్గొంటూ, కార్మికుల హక్కుల కోసం నిరంతరంగా పోరాడారు. వయసు మీద పడ్డా కూడా ఆయనలోని ఉద్యమ తపన ఏమాత్రం తగ్గలేదు. సైకిల్పై కార్యక్రమాలకు హాజరవుతూ క్రమశిక్షణ, సమయపాలన, నిస్వార్థ సేవకు మారుపేరుగా నిలిచారు.కామ్రేడ్ ఎం.ఎన్. నాయుడు గారి మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటు. ఆయన స్ఫూర్తి మార్గంలో మేమంతా కట్టుబడి పనిచేస్తామని ఏఐటీయూసీ తరపున ప్రతిజ్ఞ చేస్తాము.ఏఐటీయూసీ నాయకత్వం, కార్మికులు, సహచరులు కామ్రేడ్ ఎం.ఎన్. నాయుడు గారికి గాఢ నివాళులు అర్పిస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాము

## గడికోట భాస్కర్ రెడ్డి ఇచ్చిన తేనేటి విందులోపాల్గొని,నూతనవధూవరులను ఆశీర్వదించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రామాపురం మండలంలోని సరస్వతిపల్లె గ్రామంలో ఉండే టిడిపి ఉపాధ్యక్షులు గడికోట భాస్కర్ రెడ్డి ఇచ్చిన తేనేటి విందులో పాల్గొని, ఇటీవల పొన్న లు వారి వివాహం చేసుకున్న నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# 14న ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆశాల ధర్నాను జయప్రదం చేయండి

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 12** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని డాక్టర్ల సమస్యలను పరిష్కరించి, డాక్టర్లు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం విరమింపజేయాలని, అలాగే ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 14వ తేదీ మంగళవారం కడప ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి అనుబంధం) కడప జిల్లా సమితి పిలుపుమేరకు ఆశా కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవా ధ్యక్షులు గుంటి వేణుగోపాల్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యు. మరియమ్మ పిలుపు నిచ్చారు. ఆదివారం ఏఐటీయుసి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న డాక్టర్లు వారి సమస్యల పరిష్కారం కోసం పది రోజులపాటు ఆందోళన చేసి విజయవాడ ధర్నా చౌక్ లో నిరాహార దీక్షలు చేస్తున్న డాక్టర్ల సమస్యలను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తలకు మెరుగైన వేతనాలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.సర్వీస్ లో ఆశా కార్యకర్త మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఆశా కార్యకర్త ఉద్యోగం ఇవ్వాలని,మట్టి ఖర్చులకు 25 వేల రూపాయలుఇవ్వాలని, 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించాలని, జీతాలు పెంచాలని,




కనీస వేతనం 26, వేల రూపాయలు ఇవ్వాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, ఇతర డిమాండ్ల సాధన కోసం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో కడప , కమలాపురం నియోజకవర్గాలలోని ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నానికి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్ల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని లేనియెడల ఏపీ ఆశా వర్కర్ యూనియన్ ప్రత్యక్ష ఆందోళన చేస్తామని తెలిపారు. ప్రభుత్వం తక్షణం ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంనిర్వహిస్తామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ కర్నూలు ఎంపీ బసిపాటి నాగరాజు . పత్తికొండ నియోజకవర్గంలోని 42 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 30 లక్షల 30 వేల రూపాయలు మంజూరైంది. అందుకు సంబంధించిన చెక్కులనుపత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన ఎమ్మిగనూరు పోలీసులు



**ఎమ్మిగనూరు అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** పట్టణంలో ఎన్టీఆర్ కాలనీకి చెందిన యూ. నరేష్, 11.10.2025 తేదీన మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో శివన్న నగర్ బోర్డు సమీపంలో ఒంటరిగా కనిపించిన 18 నెలల చిన్నారిని గుర్తించారు.పాప ఒక్కతే తిరుగుతుండటాన్ని గమనించి, ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల వారిని విచారణ చేశారు. అయితే స్థానికులు ఆ చిన్నారి గురించి ఎటువంటి సమాచారం ఇవ్వలేకపోయారు .వెంటనే ఆ చిన్నారిని ఎమ్మిగనూరు టౌన్ పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చారు సదరు నరేష్.ఏమ్మిగనూరు పోలీసు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి, సదరు చిన్నారి తల్లిదండ్రులను గుర్తించే ప్రయత్నాలు ప్రారంభించారు.ఐసీడ్స్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్) సిబ్బంది సహకారంతో, అదే రోజున సాయంత్రం సుమారు 07:00 గంటల సమయంలో ఆ చిన్నారి యొక్క తల్లిను గుర్తించి, సురక్షితంగా వారికి అప్పగించడం జరిగింది.సమాజం పట్ల బాధ్యతగల పౌరునిగా యూ. నరేష్ గారి చూపిన మానవతా మనోభావం అభినందనీయం. తక్షణమే స్పందించి చిన్నారిని తన తల్లిదండ్రులకు చేర్చినటువంటి, ఏమ్మిగనూరు పోలీసులను ఏమ్మిగనూరు డిఎస్పి భార్గవి అభినందించారు.ఆ చిన్నారి తల్లిదండ్రులు, పోలీసు శాఖ కు కృతజ్ఞతలు తెలిపారు.


## విలేకరుల పేర్లతో జి.సి.సి ఉద్యోగి సిబ్బందినుండి అక్రమ డబ్బులు వసూలు.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 12. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** గిరిజన సహకార సంస్థ లో జరుగుతున్నఅవినీతి అక్రమాల సమాచారం ఏమైనా ఉంటే బయటకుపోక్కకుండా ఉండేందుకుగాను కాశీపట్నం గిరిజన సహకార సంస్థ బ్రాంచ్ ఉద్యోగులు కొందరు విలేకరులకు డబ్బులుఇచ్చి మేనేజ్ చేస్తున్నట్లు సమాచారం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం కాశీపట్నం గిరిజన సహకార సంస్థ బ్రాంచ్ పరిధిలో కొన్ని రేషన్ డిపోలు ఉన్నాయి డిపోలో జరుగుతున్న అవినీతి అక్రమాలు బయటకు రాకుండా ఉండేందుకుగాను జి.సి.సి ఉద్యోగిఒకరు విలేకరులకు ఇవ్వాలంటూ సిబ్బంది నుండి సుమారు 70. వేల రూపాయలు వసూలు చేసినట్లు తెలిసిందని అనంతగిరి మండల సీనియర్ విలేకరి వి.శంకర్రావు ఒక ప్రకటనలో విలేకరు తెలిపారు. బాధ్యతగా వ్యవహరించి ఉద్యో గాలునిర్వహించవలసినదిపోయి బాధ్యత రహితంగా అక్రమాలను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసంఅని జి.సి.సి ఉద్యోగులకు ఇదితగదని ఎంతమంది విలేకరులకు డబ్బులు ఇచ్చి అవినీతి కార్యకలాపాలు మేనేజ్ చేస్తారని విలేకర్ శంకరరావు ప్రశ్నించారు పత్రికారంగాన్ని అవమానపరిచే విధంగా ఏ ఉద్యోగిఅయిన పత్రికల పేరు చెప్పి డబ్బులు వసూలుచేస్తే సంబంధిత ఉద్యోగిపై చట్టపరమైన చర్యలకు సీనియర్ విలేకరులు వెనకాడరని ఉద్యోగులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జి.సి.సి లో జరుగుతున్న అక్రమాలు బయటకు తీసి పత్రిక ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుందని సీనియర్ విలేఖరి శంకర్రావు అన్నారు . అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఉద్యోగి ఎవరు ఎంతమంది విలేకరులకు డబ్బులు ఇచ్చారు అనేదానిపై త్వరలో ఒక ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు.

## కలియుగ దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు ,




**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 12** కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతన్నల పొలాలు పచ్చదనంతో కళకళలాడాలని, వారి కుటుంబాలు సుఖశాంతులతో జీవించాలనే మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, అభివృద్ధి కలగాలని స్వామివారిని కోరుకున్నారు. తిరుమలదర్శన్ కలియుగదైవం వెంకటేశ్వరస్వామి పత్తికొండ కంగతిశ్రీదేవమ్మ ఫార్మర్సవెల్ఫేర్ బ్లెస్సింగ్స్



## కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టె విధంగా ప్రతీ కార్యకర్త సంఘటితం కావాలి

– రాచమల్లు




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 12**ప్రొద్దుటూరు లో ఇవాళ వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నిర్వహించిన సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కూటమి ప్రభుత్వం చంద్రబాబు చేసే మోసాలను ప్రజలకు అండగా నిలిచే ప్రతీ కార్యక్రమంలో రెట్టింపు ఉత్సాహంతో ప్రతీ నాయకుడు మరియు కార్యకర్త వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయాలని, అందుకు తాము అందరికి వెన్ను దన్నుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు వైసిపి కి చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గుర్తు తెలియని లారీ ఢీకొని లక్ష రూపాయలు విలువైన బర్రె మృతి.

**జీవనాధారం కోల్పోయిన.రైతు**



**గోపవరం మండలం అక్టోబర్12( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని మిద్దిల వారిపాలెం దగ్గర ఉండే బైపాస్ నందు మిద్దెలవారిపాలెంలో ఉండే పునగాని పుల్లయ్య కు చెందిన లక్ష రూపాయలు విలువైన బర్రెను గుర్తుతెలియని లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే చనిపోయింది. రైతు కుటుంబానికి చెందిన పుల్లయ్య ఆ బర్రె ద్వారా వచ్చే పాలు అమ్ముకొని జీవనం సాగిచేవారు. దాదాపులక్షరూపాయలు విలువైన బర్రె చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కొత్తగా నిర్మిస్తున్న హైవే రోడ్డుపైకి బర్రె వెళ్లడంతో అటువైపు నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొంది. అర్ధరాత్రి కావడంతో పుల్లయ్య బర్రె కోసం ఎదురు చూసిచూసి చివరకు బైపాస్ రోడ్డు మీదికి వెళ్లి చూసేసరికి రోడ్డుమీద బర్రె చనిపోయి మిగతాజీవిగా పడి ఉంది అది చూసి రైతు బోరున విలపించాడు అ సంఘటనా చూసిన పలువురు . కొత్తగా వేస్తున్న రోడ్డుకు ఎటువంటి కంచ లేకపోవడంతో బర్రె రోడ్డుపైకి వెళ్లి చనిపోవడం జరిగిందని తెలియజేశారు ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకోవాలని పలువురుకోరుతున్నారు. బర్రె మీద ఆధారపడి జీవించే ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం ద్వారా అధికారులు ఆలోచించి ఆ కుటుంబానికి నష్టపరిహారం వచ్చేలాగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

## ప్రజలు ఇచ్చే రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

**ఇచ్చిన మంత్రి మండిపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** స్థానిక మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు కార్యకర్తలుతో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, అర్జీలు మంత్రి గారికి సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి గారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొంతమంది అధికారులు మరియు నాయకులు మంత్రి గారికి దుశ్యాలువా పుష్పగుచ్ఛములతో ఘనంగా సన్మానించారు.

## మాజీ ముఖ్యమంత్రి హొదాలో ఉన్న జగన్మోహన్ రెడ్డి మీటింగ్ పెట్టి పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి మా నాయకుడు చంద్రబాబు నాయుడు,

**మా యువ నాయకుడు నారా లోకేష్, మంత్రిగా ఉన్న నాపైన మాట్లాడారు**

**జగన్మోహన్ రెడ్డి కి నేను ఛాలెంజ్ విసురుతున్నా**

**రండి కాణిపాకం వెళ్లి వినాయకుని వద్ద ప్రమాణం చేద్దాం**




**రాయచోటి అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** నకిలీ మద్యంలో మేము భాగస్వామ్యం అయి ఉంటే ఆ దేవుడే మమ్మల్ని చూసుకుంటాడు. మీరు తప్పులు చేసి మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే మాపై ఆరోపణలు చేస్తున్నారు.ఏ రోజైనా, ఏ విషయంలోనైనా మా పార్టీలో ఉన్న నాయకులు చిన్న తప్పు చేసినా మా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటారు. మొలకలచెరువు ఘటనలో కూడా రాష్ట్ర ఎక్సైజ్ చట్ట పరిధిలో ఎవరు తప్పు చేసినా వారిని తీసుకొచ్చి శిక్షిస్తాం.ఇందులో భాగంగానే టాస్క్ ఫోర్స్ పని చేస్తోంది. ఇందులో తప్పు చేసిన వారందరినీ విచారించి జైలుకు పంపడం జరిగింది.మీ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితులు లేవనెత్తి ఉండి ఉంటే మీరు ఇలా చేసి ఉంటారా? ఆరోజు ఒక దళిత డ్రైవర్ ను చంపిన ఎమ్మెల్సీని ఈరోజు మీ వెంట పెట్టుకుని తిప్పలేదా? ఆరోజు అతని పై ఏమైనా చర్యలు తీసుకున్నారా?నెల్లూరు జిల్లాలో ఒక మహిళా శాసన సభ్యురాలిని, ఒక మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే అసభ్యకరంగా మాట్లాడిన ఘటన ను రాష్ట్రం తోపాటు భారతదేశ వ్యాప్తంగా వ్యతిరేకిస్తే ఘటన జరిగిన ఒక నెలకే వాళ్ళ ఇంటికి వెళ్లి ఆయనతో విందు చేసుకొని వెళ్తావా?మీ దగ్గర రౌడీలను, ఖూనీ కోరులను, మాఫియా ను పెట్టుకుని మీరు తప్పులు చేసేది.మేము చిత్తశుద్ధితో పనిచేస్తూ ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం.సర్పంచ్ స్థాయి నుంచి మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు వరకు ఎప్పుడో పాత ఫోటోలు పెట్టి ట్యాగులు చేస్తూ సోషల్ మీడియాలో మాపై పోస్టులు పెడుతున్నారు.మద్యం స్కాము కు సంబంధించిన డబ్బు మేము వాడిన, మా అకౌంట్ లోకి జమ అయిన, మేము తప్పు చేసినామని తెలిసినా కూడా దేనికైనా సిద్ధంమీరు మంచివాళ్లు అయితే రేపు రాబోయే కాలంలో కోర్టులలో మీకు ఎదురు దెబ్బ తగులుతుందో లేదో మీరే ఆత్మ విమర్శ చేసుకోండి.తప్పు చేసేది మీరు నెట్టేది వేరే వారి పైనా?లిక్కర్, రెవెన్యూ, ఇసుక, మైన్, ప్రతి ఒక్క రంగంలో మీ పాత్ర ఉంది.మేము తప్పు చేసి ఉంటే మా ప్రభుత్వం పెట్టుకొని మేము ఆదిలోనే అంచి వేసే వారిమి కదా? పత్రికలకు, అధికారులకు అందరికీ మేము స్వేచ్ఛను ఇచ్చాం.ఎవరైతే ఈ లిక్కర్ స్కామ్ లో తప్పు చేశారో వారికి శిక్ష పడేలా చేస్తున్నామే తప్పా ఎక్కడ ఎవరి ప్రమేయం లేదు.వైసిపి నాయకులు ఇప్పటికైనా మేల్కోవాలి మెడికల్ కాలేజీల పైన కోటి సంతకాలు అంట అయ్యా మీరు కోటి సంతకాలు పెట్టించాలంటే మీకు ఎలక్షన్లో వచ్చిన ఓట్లే కోటి ఉన్నాయి మీరు ఎన్ని సంతకాలు పెట్టిస్తారని నేను అడుగుతున్నా జగన్మోహన్ రెడ్డి, ఆయన్ను, ఆయన పార్టీని ప్రజలు ఎక్కడ మరిచిపోతారో అనే భ్రమలో నేడు ఏదో ఒక కార్యక్రమం పెట్టుకుంటుకొని ప్రజల్లోకి వస్తున్నారు

## ఈనెల 13న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం).

**అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**

**అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 13న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలి.

# విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 15 నుండి జరిగే సమ్మెకు మద్దతు

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్

సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు




**బద్వేల్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్)** కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేసేవరకు , వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేసి గ్రేడ్.2 కార్మికులకు న్యాయం చేయాలని , ఉద్యోగుల డి ఏ విడుదల చేయాలనీ, పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించే వరకు పోరాటాలు కొనసాగించాలని, కారుణ్య నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని, నగదురహిత అపరిమిత మెడికల్ పాలసీని వర్తింపజేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ చేయాలని,నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల విద్యుత్ సంస్థకు 192 కోట్ల భారం తగ్గుతుందని, తద్వారా వేతనాలలో వ్యత్యాసాన్ని నివారించవచ్చుని, 2022 అరియర్స్ చెల్లించవచ్చుని, పీసిరేట్ వర్కర్లైన, ఎస్ పి ఎం స్టోర్స్ హమాలీలకు, మీటర్ రీడర్ లకు, పిసీఎలకు, ఎటిఎం, లాంటి అనేకమందికి ఉద్యోగ భద్రత, కనీస వేతనం చెల్లించవచ్చుని , అర్హత కలిగిన ఉద్యోగులకు, జేఈ, జేఏ, కన్వర్షన్ ఇవ్వాలని, ఒకవైపు ధరలు పెరుగుతున్న పెండింగ్ డిఏ లు విడుదల చేయకపోవడం అన్యాయమని, విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు శాంతియుత వాతావరణంలో పరిష్కరించాలని లేని ఎడల అక్టోబర్ 15 నుండి జరిగే సమ్మెకు మా స్ట్రగుల్ కమిటీగా పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నాం. అంతేకాక మేము సైతం సమ్మె కు సిద్ధంగా ఉన్నామని దానికి పూర్తిగా యాజమాన్యమే బాధ్యత వహించాలని తెలుపుతున్నాం. కార్మిక వర్గ శ్రేయస్సు, సమస్యల పరిష్కారమయ్యే వరకు, ప్రైవేటీకరణ విధానాలనుండి సంస్థను రక్షించుకోవాలని , విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే బిల్లుకు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక ఉద్యోగులకు అందరికీ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మైదుకూరు డివిజన్ కార్యదర్శి పి సి కొండయ్య, జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, బద్వేల్ సబ్డివిజన్ కార్యదర్శి అబ్దుల్ రహీం కమిటీ నాయకులు మురళీధర్ రెడ్డి నాయుడు ఓబులేసు వెంకటేష్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలెక్కడ?

నిర్మల్ జిల్లాలో ఇంకా తెరుచుకోని మక్కల కొనుగోలు సెంటర్లు

చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కారు

బహిరంగ మార్కెట్‌లో దక్కని మద్దతు ధర

అందినకాడికి దండుకుంటున్న దళారులు, వ్యాపారులు

క్వింటాలు మక్కలు రూ.1900లకే కొనుగోలు

వేలాది రూపాయలు నష్టపోతున్న రైతులు



**నిర్మల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మక్క రైతులకు కష్టాలు తప్పడం లేదు. రెండేళ్లుగా మక్కల కొనుగోళ్లపై ప్రభుత్వం చేతులెత్తేస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటకు మద్దతు ధర దక్కక నష్టపోతున్నారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో రైతుల కష్టాన్ని దళారులు, ప్రైవేట్ వ్యాపారులు అందినకాడికి దోచుకుంటున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోతుండడంపై రైతులు మండిపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ వానకాలం సీజన్‌లో 16వేల ఎకరాల్లో రైతులు మక్కజొన్న పంటను సాగు చేశారు. జిల్లాలో ఈ సారి 4,800 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అధిక వర్షాలతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. చాలా చోట్ల తెంపి ఆరబెట్టిన మక్క కంకులు కూడా తడిసిపోయాయి. కొన్ని చోట్ల కంకులకు మొలకలు వచ్చాయి. మిగిలిన పంటనైనా అమ్ముదామంటే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. ఇదే అదునుగా దళారులు, ప్రైవేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా పంటకు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలోని నిర్మల్, సోన్, దిలావర్‌పూర్, నర్సాపూర్(జీ), లక్ష్మణచాంద, సారంగాపూర్, ఖానాపూర్ మండలాల్లో మక్కపంట చేతికి రాగా, రైతులు మక్కలను రోడ్లపై ఆరబెట్టి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు తెరుస్తారోనని ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే మక్క రైతులకు క్వింటాలుకు రూ.330 బోనస్ కూడా ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ప్రస్తుతం బోనస్ సంగతి దేవుడెరుగు.. అసలు మద్దతు ధరకే కాంగ్రెస్ సర్కారు ఎసరు పెట్టిందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**తగ్గిన పంట దిగుబడి**

%ఈ వానకాలం సీజన్‌లో భారీ వర్షాలు కురియడంతో దాని ప్రభావం పంట దిగుబడిపై పడింది. ఎకరానికి 30 నుంచి 35 క్వింటాళ్ల పంట దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం ఎకరానికి 20 క్వింటాళ్ల కంటే ఎక్కువగా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. తగ్గిన పంట దిగుబడికి తోడు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదంటున్నారు. ప్రైవేట్ వ్యాపారులు మంచి నాణ్యత కలిగిన మక్కలను రూ.1800 నుంచి 1900లకు కొనుగోలు చేస్తుండగా, సాధారణ రకం మక్కలకు రూ.1500 మాత్రమే చెల్లిస్తున్నారు. మద్దతు ధరతో పోల్చితే రైతులు క్వింటాలుకు రూ.500 నుంచి 700 వరకు నష్టపోతున్నారు. ప్రస్తుతం ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేసుకుంటే ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎకరానికి రూ.10వేల నుంచి 14వేల వరకు రైతులు నష్టపోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి క్వింటాల్‌కు రూ.2,400 మద్దతు ధరను కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**రూ.13 వేలు నష్టపోయిన**

ఈ వానకాలం సీజన్‌లో రెండెకరాల్లో మక్క పంట వేసిన. ఎకరానికి 25 క్వింటాళ్ల వరకు వస్తుందని అనుకున్న. వానలతో పంట దెబ్బతిని 13 క్వింటాళ్ల చొప్పున రెండు ఎకరాలకు 26 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కొనుగోలు కేంద్రాలకు లేక ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాల్‌కు రూ.1900లకు అమ్మిన. క్వింటాలుకు రూ.500 చొప్పున 13వేల నష్టపోయిన. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మక్కలు కొంటలేరు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి బాధలు లేకుండే.

**కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

3 ఎకరాల్లో రెండెకరాల్లో వరి, ఎకరంలో మక్కపంట వేసిన. మక్క పంటకు పెట్టుబడి ఖర్చులు రూ.10వేల వరకు కాగా, 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ సారి మక్కలకు ధర లేకపోవడంతో నష్టపోతున్నాం. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాలుకు రూ.1900 చొప్పున అమ్మిన. ప్రభుత్వమే కొనుగోలు చేస్తే రూ.10వేల వరకు అదనంగా వచ్చేవి. ఇప్పటికైనా కేంద్రాలను ఏర్పాటు చేసి మక్క రైతులను ఆదుకోవాలి.

# 'ఇందిరమ్మ'కు ఉపాధిహామీ

**కై లాస్‌నగర్:** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఆ శించిన స్థాయిలో ముందుగుసాగడం లేదు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం లబ్ధిదారులకు ఆర్థికభారం త గ్గించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ స్కీంకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చే సింది. తాజా నిర్ణయంతో జాబ్‌కార్డు కలిగిన కూ లీలకు అదనపు ప్రయోజనం కలిగి ఆర్థిక సాంత్వన చేకూరనుంది. సర్కారు నిర్ణయంపై ఇందిరమ్మ లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇందిరమ్మ పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి ప్రభుత్వం 3,500 చొప్పున ఇళ్లు మంజూరు చేసింది. ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు రూ.5లక్షల చొప్పున చెల్లిస్తోంది. ఇళ్ల నిర్మాణ దశలను అనుసరించి బిల్లులు చెల్లించనుంది. బేస్మెంట్ దశలో రూ.లక్ష, గోడల నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష, స్లాబ్ లెవల్ వరకు పూర్తయితే రూ.2లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తిస్థాయిలో జరిగాక రూ.లక్ష చొప్పున నాలుగు విడతల్లో అందజేస్తోంది. లబ్ధిదారులు ఆర్థి కంగా ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.లక్ష చొ ప్పున తక్షణమే ఆర్థికసాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానించాలని నిర్ణయం తీసుకుంది. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని భావిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం



చేసింది. ఉపాధి కూలీలకు 90రోజుల పనిదినాలు కల్పించాలని నిర్ణయించింది. రోజుకు రూ.307 చొప్పున 90రోజుల పనిదినాలకు గాను రూ.27,630 వారికి అదనంగా లబ్ధి చేకూర్చాలని భావిస్తోంది. అయితే బేస్మెంట్ స్థాయి వరకు 40 రోజులు, లెంటల్ స్థాయి వరకు 30 రోజులు, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మరో 20రోజుల పాటు పని కల్పించనుంది. ఒకవేళ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే బేస్మెంట్ వరకు నిర్ణీత 90రోజుల పనిదినాలు పూర్తయితే మిగతా పనిదినాలను వచ్చే ఆర్థికసంవత్సరంలో ఇచ్చే వెసులుబాటు కల్పించింది. కూలీల వేతనాల చెల్లింపు కోసం నిర్మాణ పనుల్లోని మూడు దశల్లో లబ్ధిదారుడి ఫొటోలు తీసుకుని వాటిని ఆన్‌లైన్‌లో హౌసింగ్‌శాఖ అధికారులు అప్‌లోడ్ చేయనున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత పంచాయ తీ సెక్రటరీ దాన్ని ధ్రువీకరించినట్లయితే దాని ఆధారంగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో బిల్లులు జమకానున్నాయి. తద్వారా లబ్ధిదారు ఇంటి నిర్మాణాన్ని వేగవంతం చేసుకోవడంతో పాటు కూలీలకు చెల్లించే ఆర్థికభారాన్ని తగ్గించుకోన్నారు.

## ఏపీ ఎస్పీడీసీఎల్ వారి నూతన సర్కిల్ ఆఫీస్(ఎస్ ఈ) ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** పట్టణంలోని చిత్తూర్ రోడ్ నందు గల విద్యుత్ కార్యాలయం నందు విద్యుత్ ఉద్యోగస్తుల పరిపాలన సౌలభ్యం కోసం అన్నమయ్య జిల్లా నూతన సర్కిల్ ఆఫీస్ ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి గారు... ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగస్తులు మంత్రి గారికి దుశ్శాలువ పుష్పగుచ్ఛంలతో ఘన స్వాగతం పలికారు.తర్వాత మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో లో వోల్టేజ్ కొరత మరియు సిబ్బంది కొరత లేకుండా కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఐఐసిడైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# డీసీసీ అధ్యక్షులపై కసరత్తు

**మహబూబ్‌నగర్:** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రద్దుతో ఆశావహుల్లో నైరాశ్యం అలుముకుంది. ఇదే క్రమంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టడం.. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న డీసీసీ అధ్యక్ష పీఠాల భర్తీకి కసరత్తు ప్రారంభించడంతో పార్టీలో మళ్లీ సందడి మొదలైంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఖరారుకు సంబంధించి ఏఐసీసీ పరిశీలకులుగా నియమితులైన వారు జిల్లాల బాట పట్టారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల పరిశీలకుడు కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణస్వామి శనివారం పాలమూరుకు చేరుకున్నారు. ముందుగా నారాయణపేటలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మహబూబ్‌నగర్‌కు చేరుకుని స్థానిక నేతలతో ముచ్చటించారు. ఆదివారం నుంచి ఈ రెండు జిల్లాల్లో అభిప్రాయాల సేకరణతో పాటు డీసీసీ అధ్యక్షుల ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. అదేవిధంగా మరో పరిశీలకుడు పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి ఆదివారం నాగర్‌కర్నూల్, 14న వనపర్తి, 16న జోగులాంబ గద్వాలలో పర్యటించనున్నారు.

**నవంబర్‌లో ఖరారయ్యే అవకాశాలు**

ఏఐసీసీ పరిశీలకులు ఆయా జిల్లాల్లో పర్యటిస్తూ డీసీసీ అధ్యక్షులుగా ఎవరిని నియమిస్తే బాగుంటుందని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నారు. అదేవిధంగా అధ్యక్ష పదవులను ఆశిస్తున్న నేతల నుంచి ఈ నెల 18వ తేదీ దాకా దరఖాస్తులు స్వీకరించనున్నారు. వడబోత తర్వాత ఒక్కో జిల్లాకు ఆరుగురి పేర్లతో ఈ నెల 22వ తేదీ నాటికి అటు ఏఐసీసీ, ఇటు పీసీసీకి అందజేయనున్నారు. అనంతరం సీఎం ఇతర ముఖ్య నేతలు జిల్లా ఇన్‌చార్జులు, ఇన్‌చార్జి మంత్రు లు, ఆయా జిల్లాల నుంచి ఎమ్మెల్యేలుగా ప్రాతిని ధ్యం వహిస్తున్న మంత్రులతో సంప్రదింపులు జరి పి సామాజిక వర్గాల (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్, మహిళ) వారీగా పార్టీ జిల్లా అధ్యక్ష పదవులను కేటాయించనున్నారు. మొత్తానికి వచ్చే నెల తొలివారంలో డీసీసీ అధ్యక్షులు ఖరారు కానున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఆశావహులు తాము చేసిన దరఖాస్తుల్లో పార్టీకి అందించిన సేవలు, అనుభవం, గతంలో నిర్వర్తించిన బాధ్యతలు తదితర వివరాలను స్పష్టంగా పేర్కొంటూ బయోడేటా ఇవ్వాలని పరిశీలకులు సూచిస్తున్నారు.

**జిల్లాల వారీగా పోటాపోటీ ఇలా..**


మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి డీసీసీ చీఫ్‌గా ఉన్నారు. ఆయనతో పాటు ఈ పదవి కోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకుడు ఎన్‌పీ వెంకటేష్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డీసీసీ ప్రధానకార్యదర్శి సిరాజ్‌ఖాద్రి పోటీపడుతున్నారు. వనపర్తి జిల్లాకు సంబంధించి ప్రధానంగా ముగ్గురి మధ్య పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. లక్కాకుల సతీష్, రాజేంద్రప్రసాద్, డి.కిరణ్ కుమార్ డీసీసీ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మూడు వర్గాల మధ్య డీసీసీ పదవికి పోటీ నెలకొంది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వర్గంలోని గద్వాలకు చెందిన గడ్డం కృష్ణారెడ్డి, మల్దకల్ మండలానికి చెందిన పటేల్ ప్రభాకర్‌రెడ్డి.. జెడ్పీ మాజీ అధ్యక్షురాలు సరిత భర్త తిరుపతయ్య, మల్దకల్‌కు చెందిన నల్లారెడ్డి పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఏఐసీసీ నాయకుడు సంపత్‌కుమార్.. సరిత వర్గంలోని నల్లారెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు పార్టీలో ప్రచారం జరుగుతోంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఉన్నారు. ప్రస్తుతం డీసీసీ అధ్యక్ష పదవిపై పార్టీ మైనార్టీ విభాగ జిల్లా అధ్యక్షుడు హబీబ్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్ రెడ్డి, కొల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము యాదవ్ ఆశలు పెట్టుకున్నట్లు తెలిసింది. నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి ఉన్నారు. మరికల్ మండలం తీలేరుకు చెందిన ఆయనతో పాటు మక్తల్ మండలానికి చెందిన బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, ధన్వాడ మండలంలోని గోటూరు నాగేశ్వర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండలానికి చెందిన మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ప్రసన్నరెడ్డి, కోస్గి మండలం పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మద్దూరు మాజీ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి సైతం డీసీసీ పదవిపై ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి.. వెల్నెస్ ఎండీ సుమన్ గౌడ్

**నిజామాబాద్ :** క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని వెల్నెస్ ఎండీ సుమన్ గౌడ్ సూచించారు. క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వెల్నెస్ హాస్పిటల్స్, ఇండోర్ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పుల్లాంగ్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి వెల్నెస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతతో ఈ ర్యాలీ నిర్వహించామని, క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తిస్తే అరికట్ట వచ్చని, ఒకవేళ క్యాన్సర్ కు గురైన వారిని కూడా నేటి ఆధునిక వైద్య టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ చికిత్స ద్వారా కొందరు మేలుకున్న సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అలాగే ఈ ర్యాలీకి సహకారం అందించిన రోటరీ క్లబ్, లైన్స్ క్లబ్, యూబీ హోటల్ మేనేజ్మెంట్ విద్యార్థులు, మెడికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారని వారు అన్నారు. అలాగే వెల్నెస్ ఆస్పత్రి ద్వారా జిల్లా ప్రజలకు గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు, అలాగే వెల్నెస్ హాస్పిటల్‌కు వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఆసుపత్రి యాజమాన్యం తరపున రూ.50 వేల విలువ గల ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డును తమ ఆసుపత్రికి వచ్చే వైద్యులు తమ ఆధార్ కార్డు ఆస్పత్రిలో చూపిస్తే ఉచిత హెల్త్ కార్డు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని జిల్లాలోని పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. భవిష్యత్‌లో కూడా వెల్నెస్ ఆస్పత్రి ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య అందించడంతో పాటు వారి చికిత్సలో రాయితీని కూడా కల్పిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్నెస్ ఆసుపత్రి ఎండీ సుమన్ గౌడ్, ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్, ఆసుపత్రి వైద్యులు పొద్దుటూరి కౌశిక్, నాగ నాయక్, ప్రశాంత్ రెడ్డి, కిరణ్ కేతావత్, ఆసుపత్రి జనరల్ మేనేజర్ అరవింద్ తోపాటు వెల్నెస్ ఆస్పత్రి సిబ్బంది, ఇందూర్ ఆసుపత్రి హెడ్ డాక్టర్ అమర దీపిక, డాక్టర్ అరవింద్,

# బిజినెస్

## టాటా మ్యుచువల్ ఫండ్ యాప్‌లో కొత్త ఫీచర్



న్యూఢిల్లీ: ఈక్వల్-వన్‌మనీ సంస్థతో కలిసి టాటా మ్యుచువల్ ఫండ్ యాప్‌లో పోర్ట్‌ఫోలియో 360 ఫీచరును ప్రవేశపెట్టినట్లు టాటా అసెట్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 సందర్భంగా దీన్ని ఆవిష్కరించింది. వివిధ బ్యాంకు ఖాతాలు, ఫండ్స్, ఈక్విటీలు, ఎఫ్‌డీలు మొదలైన వాటి వివరాలన్నీ ఒకే దగ్గర చూసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని సంస్థ సీఈవో ప్రతీక్ భోజె తెలిపారు. రిటైర్మెంట్‌లాంటి ఆర్థిక ప్రణాళికలు వేసుకునేందుకు ఇన్వెస్టర్లకి సహాయకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రవేశపెట్టిన కొద్ది నెలల్లోనే టాటా మ్యుచువల్ ఫండ్ యాప్ డౌన్‌లోడ్‌లు 6 లక్షల పైగా నమోదైనట్లు వివరించారు. పారదర్శకత, ఆవిష్కరణలపరంగా అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ పోర్ట్‌ఫోలియో 360ని తీర్చిదిద్దినట్లు ఈక్వల్%-%వన్‌మనీ వ్యవస్థాపకుడు కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## రాబర్ట్ కియోసాకి హెచ్చరిక:

## ఈ ఏడాదే అతిపెద్ద క్రాష్!



ఎక్స్ వేదికగా పెట్టుబడికి సంబంధించిన విషయాలను పేర్కొంటూ ఉండే.. రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత 'రాబర్ట్ కియోసాకి' మరో ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో.. ఈ ఏడాది అతిపెద్ద క్రాష్ జరుగుతుందని హెచ్చరించారు. ప్రపంచ చరిత్రలో అతిపెద్ద క్రాష్ జరుగుతుందని.. నేను ముందే ఊహించాను. ఆ క్రాష్ ఈ ఏడాది జరుగుతుంది. బేబీ బూమ్ రిటైర్మెంట్లు తుడిచిపెట్టుకుపోతున్నాయి. కియోసాకి ప్రకారం.. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను పొందే అవకాశం ఉందని, ఇదే అతిపెద్ద క్రాష్ అని స్పష్టంగా అర్థమవుతోంది. స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోవడానికి టారిఫ్ ప్రభావం, ఆర్థిక మాంద్యం, అంతర్జాతీయ అనిశ్చితి మొదలైనవి ప్రధాన కారణాలు. డబ్బు కూడబెట్టొద్దు, నిజమైన ఆస్తులలో పెట్టుబడి పెట్టండని హెచ్చరిస్తూనే ఉన్నాను. చాలా సంవత్సరాలుగా.. నేను సేవర్స్ ఓడిపోయేవారు అని చెబుతూనే ఉన్నాను. చాలా సంవత్సరాలుగా నేను బంగారం, వెండి, బిట్‌కాయిన్ వంటి వాటిలో పెట్టుబడి పెట్టాలని సూచించాను. వాటి ధరలు ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నాయో అందరికీ తెలుసు. ఇప్పుడు ఎథెరియంలను సేవ్ చేయమని చెబుతున్నాను. ఈ రోజు నేను వెండి %ని ఎథెరియం ఉత్తమమైనవని నమ్ముతున్నాను. ఎందుకంటే వీటి విలువ పెరుగుతూనే ఉంటుంది. వీటిని ముఖ్యంగా పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. దీనివల్ల డిమాండ్ పెరుగుతుంది. దయచేసి వెండి, ఎథెరియం లాభాలు %ని నష్టాలను మాత్రమే కాకుండా.. ఉపయోగాన్ని కూడా అధ్యయనం చేయండి. మీ సొంత ఆర్థిక జ్ఞానంతో పెట్టుబడి పెట్టండి. ఎప్పటికప్పుడు మీ సొంత ఆర్థిక తెలివితేటలను పెంచుకుంటుంటే.. తప్పకుండా ధనవంతులు అవుతారు. జాగ్రత్తపడండి అంటూ కియోసాకి ట్వీట్ చేశారు.

### పెరుగుతున్న వెండి ధరలు

బంగారం ధరలు మాదిరిగానే.. వెండి ధరలు అమాంతం పెరుగుతున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో కేజీ వెండి రూ. 190000 వద్దకు చేరింది. ఈ సందర్భంగా "వెండి 50 డాలర్లు దాటేసింది, తరువాత 75 డాలర్లకు?.. సిల్వర్, ఎథిరియం హాట్, హాట్" (ధరలు భారీగా ఉన్నాయని) అంటూ కియోసాకి ట్వీట్ చేశారు. దీన్నిబట్టి చూస్తే.. వెండి కూడా మరింత పెరుగుతుందని తెలుస్తోంది.

# క్రిప్టో కరెన్సీకి ట్రంప్ షాక్..

# చైనాపై అదనపు సుంకాల ఫలితం



అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ట్రంప్ బాధ్యతలు స్వీకరించాక క్రిప్టో కరెన్సీలు దూసుకెళ్లాయి. అతిపెద్ద క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ విలువ గతవారంలో 1,25,000 డాలర్ల (సుమారు రూ.1.10 కోట్లకు) చేరింది. ట్రంప్ ప్రభుత్వం క్రిప్టో అనుకూల విధానాలు అనుసరించడంతో, వీటి ధరలు దూసుకెళ్తున్నందున, పెట్టుబడులు పెట్టిన మదుపర్లు సంతోషంగా ఉన్నారు. వీరికి ఈనెల 10న గట్టి షాక్ తగిలింది. ఇది కూడా ట్రంప్ నిర్ణయం వల్లే. చైనా ఉత్పత్తులపై ఇప్పటికే 30% దిగుమతి సుంకాన్ని అమలు చేస్తున్న ట్రంప్, మరో 100% సుంకాన్ని వేస్తున్నట్లు ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో క్రిప్టో కరెన్సీల విలువలు ఒక్కసారిగా పతనమై, అంతర్జాతీయంగా క్రిప్టో ట్రేడర్లు 19 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.70 లక్షల కోట్ల) నష్టాలను మూటగట్టుకున్నారు.

**చైనాతో సంబంధం ఏంటి?**

చైనా ఉత్పత్తులపై సుంకాన్ని నవంబరు 1 నుంచి 130% చేస్తామని ట్రంప్ ప్రకటించగానే.. బిట్‌కాయిన్, ఎథెరియమ్, సొలానా, బినాన్స్.. తదితర క్రిప్టో కరెన్సీ ధరలు భారీగా పతనం అయ్యాయి. క్రిప్టో కరెన్సీల్లో చైనా పెట్టుబడులు ఎంతో అధికంగా ఉన్నాయి. చైనా ట్రేడర్ల సంఖ్య కూడా ఎక్కువే. చైనా ట్రేడర్లు పెద్దఎత్తున అమ్మకాలకు దిగడం వల్లే క్రిప్టో కరెన్సీలు భారీగా నష్టపోయాయి. క్రిప్టో ధరలు ఇంకా కొంత దిగివచ్చే అవకాశం ఉందని నిపుణులు వివరిస్తున్నారు.

**మూడేళ్ల బుల్‌మార్కెట్..**

బిట్‌కాయిన్, ఇతర క్రిప్టో కరెన్సీల్లో దాదాపు గత మూడేళ్లుగా బుల్‌మార్కెట్ కొనసాగుతోంది. చెప్పుకోదగ్గ పతనం ఇప్పుడే కనిపిస్తోంది. బిట్‌కాయిన్ విలువ జీవనకాల గరిష్ఠమైన 1.25 లక్షల డాలర్ల నుంచి తగ్గి, 1,12,160 డాలర్లకు చేరింది. ఇది లక్ష డాలర్ల స్థాయికి దిగిరావచ్చని క్రిప్టో వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అక్కడ ఆగకుండా ఇంకా కిందకు పడిపోతే క్రిప్టోల బుల్‌మార్కెట్ ధోరణి ముగిసినట్లే. కొద్ది రోజుల్లోనే క్రిప్టో కరెన్సీల మార్కెట్ విలువ 4.30 ట్రిలియన్ డాలర్ల నుంచి 3.74 ట్రిలియన్ డాలర్లకు పడింది. దాదాపు 490 బి.డాలర్ల ట్రేడింగ్ వాల్యూమ్ నమోదు కావడం గమనార్హం. బిట్‌కాయిన్ ధర తగ్గడంతో, క్రిప్టో కరెన్సీల మొత్తం మార్కెట్ విలువలో బిట్‌కాయిన్ వాటా 59 శాతానికి తగ్గింది.

**అరుదైన లోహాలపై చైనా తాజా ఆంక్షలివీ**

అరుదైన లోహాల తవ్వకం, ప్రాసెసింగ్, టెక్నాలజీ ఎగుమతులపై చైనా మరిన్ని ఆంక్షలు విధించిన నేపథ్యంలోనే, ఆ దేశంపై ట్రంప్ 100% అదనపు సుంకం ప్రకటించారు. అరుదైన లోహాల తవ్వకం, కరిగించడం, వేరుచేయడం, మెటల్ స్మెల్టింగ్, అయస్కాంత ఉత్పత్తుల తయారీతో పాటు ద్వితీయ వనరుల నుంచి అరుదైన లోహాల రీసైక్లింగ్, వినియోగానికి సంబంధించిన సాంకేతికత పరిజ్ఞానం, వాటి వాహకాల ఎగుమతులకు అనుమతులు పొందడాన్ని చైనా తప్పనిసరి చేసింది. భారత్- చైనాలే అమెరికా-చైనా మధ్య వాణిజ్య చర్చల్లో అరుదైన లోహాల సరఫరా కీలకాంశంగా ఉంది.

## ఎంఎఫ్‌లకు తగ్గుతున్న గిరాకీ.. ఈక్విటీల్లోకి క్షీణిస్తున్న పెట్టుబడులు




**న్యూఢిల్లీ :** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) పెట్టుబడులు వరుసగా రెండో నెలా పడిపోయాయి. గత నెల సెప్టెంబర్‌లో రూ.30,421 కోట్లకే పరిమితమైనట్లు శుక్రవారం భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ) విడుదల చేసిన గణాంకాలు చెప్తున్నాయి. అంతకుముందు నెల ఆగస్టులో ఇవి రూ.33,430 కోట్లుగా ఉండగా.. 9 శాతం దిగజారినట్లైంది. అయితే జూలైలో ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.42,703 కోట్లుగా ఉండటం గమనార్హం. కాగా, అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు, స్టాక్ మార్కెట్లలో నెలకొన్న తీవ్ర ఒడిదొడుకులు.. ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయన్న అంచనాలున్నాయి. అయినప్పటికీ ఈక్విటీ స్కీముల్లోకి మ్యూచువల్ ఫండ్స్ నుంచి పెట్టుబడులు రావడం వరుసగా ఇది 55వ నెల అని యాంఫీ తెలిపింది. అయితే సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (సిప్)కు ఆదరణ ఉందని, సెప్టెంబర్‌లో వీటి వాటా రూ.29,361 కోట్లని పేర్కొన్నది. ఆగస్టులో రూ.28,265 కోట్లేనని గుర్తుచేసింది.

50%దాకా నష్టాలున్నా..

మ్యూచువల్ ఫండ్స్ ఏ స్టాక్‌లోనైనా పెట్టుబడులు పెట్టాలనుకుంటే దాని గురించి విస్తృత పరిశోధనలు చేస్తాయి. అలాగే దీర్ఘకాలిక వృద్ధిపైనే దృష్టి పెడుతాయి. అయితే దాదాపు గడిచిన ఏడాది కాలంలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు పెట్టిన సుమారు 40 షేర్లు మదుపరులకు నష్టాలనే పంచడం గమనార్హం. ఇందులో టాప్-10 షేర్లు తమ 52 వారాల గరిష్ఠ స్థాయిల నుంచి 40 నుంచి 51 శాతం విలువను కోల్పోయాయి. మిగతావి 25 శాతం వరకు నష్టాల్లో కూరుకుపోయాయి. నిజానికి నష్టాలు వాటిల్లుతున్నా నిరుడు సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జూన్ వరకు గమనిస్తే.. ప్రతీ త్రైమాసికంలో కొంతమేర ఈ షేర్లలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు పెరుగుతూపోవడమే తప్ప తరిగిన సందర్భాలు లేకపోవడం విశేషం. ఇది లాభదాయకమేనా? అంటే.. కాలమే సమాధానం చెప్పాలి.

# పోరాడుతున్న వెస్టిండీస్..

# స్పోర్ట్స్

## మూడో రోజు ముగిసిన ఆట



దిల్లీ: భారత్‌తో జరిగిన తొలి టెస్టులో విఫలమైన విండీస్ బ్యాటర్లు.. అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో కాస్త పుంజుకున్నారు. జట్టును ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించేందుకు పోరాడుతున్నారు. నాలుగో రోజు కూడా భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఎక్కువ సేపు క్రీజులో నిలిస్తే టీమ్‌ఇండియాకు కొంత లక్ష్యాన్ని నిర్దేశించే అవకాశముంది. తొలి ఇన్నింగ్స్‌లో 140/4తో మూడో రోజు ఆటను కొనసాగించిన కరేబియన్ జట్టు.. కుల్‌దీప్ యాదవ్ (5/82) దెబ్బకు కుదేలై 248 పరుగులకు ఆలౌటైంది. దీంతో 270 పరుగుల వెనుకబడి 'ఫాలో ఆన్' నుంచి తప్పించుకోలేకపోయింది. త్యాగ్‌నారాయణ్ చందర్‌పాల్ (10), అథనాజ్ (7) విఫలమవడంతో వెస్టిండీస్ ఫాలో ఆన్‌లోనూ 35 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో కరేబియన్ జట్టు మరోసారి కుప్పకూలి మూడో రోజే మ్యాచ్ ముగుస్తుందేమోనని అంతా భావించారు. కానీ, విండీస్ బ్యాటర్లు జాన్ క్యాంప్‌బెల్ (87బంతి 145 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), షైయ్ హోప్ (66బతి 103 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాట పటిమ ప్రదర్శిస్తున్నారు. దీంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి కరేబియన్ జట్టు 173/2 స్కోరుతో నిలిచి ఇంకా 97 పరుగుల వెనుకంజలో ఉంది. క్యాంప్‌బెల్, షైయ్ హోప్ అభేద్యమైన మూడో వికెట్‌కు 138 పరుగుల భాగస్వామ్యాన్ని (207 బంతుల్లో) నెలకొల్పింది. ఈ జంటను విడదీయడానికి భారత బౌలర్లు ఎంతగానో శ్రమించినా ఫలితం లేకపోయింది. క్యాంప్‌బెల్ 69 బంతుల్లో, హోప్ 80 బంతుల్లో అర్ధ శతకాలు అందుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ బ్యాటర్లలో అథనాజ్ (41) టాప్ స్కోరర్. షైయ్ హోప్ (36), త్యాగ్‌నారాయణ్ చందర్‌పాల్ (34), అండర్సన్ ఫిలిప్ (24), టెవిన్ ఇమ్లాచ్ (21), ఖేరీ పియెరీ (23), జస్టిన్ గ్రీవ్స్ (21), జైడెన్ సీల్స్ (13) పరుగులు చేశారు. కుల్‌దీప్ ఐదు వికెట్ల ప్రదర్శన చేయగా.. జడేజా 3, బుమ్రా, సిరాజ్ ఒక్కో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే.

## ఒకే ఏడాదిలో వెయ్యి పరుగులు..

## తొలి బ్యాటర్‌గా చరిత్రకెక్కిన మంధాన!




భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డుల వెల్లువ కొనసాగుతోంది. భీకర ఫామ్‌లో ఉన్న ఈ లెఫ్ట్ హ్యాండర్ వరల్డ్ కప్‌లో అర్ధ శతకంతో మరో మైలురాయిని అధిగమించింది. ఈ ఏడాది వన్డేల్లో వెయ్యి పరుగులు పూర్తి చేసుకుంది విధ్వంసక ఓపెనర్. దాంతో, మహిళా క్రికెట్ చరిత్రలో ఒక క్యాలెండర్ ఇయర్‌లో ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ ఏడాది వన్డేల్లో వెయ్యి పరుగులతో ఆస్ట్రేలియా దిగ్గజం బెలిండా క్లార్క్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టింది బ్యాటింగ్ క్వీన్. ఆసీస్ వెటరన్ అయిన క్లార్క్ 1997లో 970 రన్స్‌తో చరిత్ర సృష్టించింది. అప్పటినుంచి .. దాదాపు 27 ఏళ్లుగా చెక్కు చెదరని రికార్డును మంధాన బ్రేక్ చేసింది. మొత్తంగా 18 ఇన్నింగ్స్‌ల్లో మంధాన 59.00 సగటుతో 1,062 పరుగులు సాధించింది.

**ఆస్ట్రేలియాపై రెండు సెంచరీలతో**


ఈ ఏడాది సూపర్ ఫామ్‌లో ఉన్న మంధాన పరుగుల వరద పారిస్తోంది. వరల్డ్ కప్ ముందే ఆస్ట్రేలియాపై రెండు సెంచరీలతో కదం తొక్కిన ఈ డాషింగ్ బ్యాటర్ మెగా టోర్నీ తొలి రెండు మ్యాచుల్లో నిరాశపరిచింది. కానీ, వైజాగ్‌లో ప్రతీకా రావల్‌తో కలిసి ఆసీస్ బౌలర్లను ఉతికేస్తూ జట్టుకు శుభారంభం ఇచ్చిన మంధాన సెంచరీ ముందు ఔటయ్యింది. లేదంటే.. ఈ ఏడాది నాలుగు సెంచరీలతో రెండో స్థానంలో ఉన్న ఆమె తంజిబ్ బ్రిట్స్ రికార్డును సమం చేసేది. హాఫ్ సెంచరీ తర్వాత వెనుదిరిగిన మంధాన వన్డేల్లో 5వేల పరుగుల క్లబ్‌లో చేరింది.

## సౌతాఫ్రికాతో తొలి టెస్ట్.. రాణించిన పాక్ బ్యాటర్లు



రెండు టెస్టులు, మూడు టీ20లు, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ల కోసం సౌతాఫ్రికా జట్టు పాకిస్తాన్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా ఇవాళ (అక్టోబర్ 12) తొలి టెస్ట్ మొదలైంది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పాకిస్థాన్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి రోజు పాక్ బ్యాటర్లు తలో చేయి వేయడంతో పాక్ మంచి స్కోర్ సాధించింది. ఆట ముగిసే సమయానికి పాక్ 5 వికెట్ల నష్టానికి 313 పరుగులు చేసింది. పాక్ ఇన్నింగ్స్‌లో నలుగురు అర్ధ సెంచరీలు చేశారు. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (93) తృటిలో సెంచరీ మిస్ కాగా.. కెప్టెన్ షాన్ మసూద్ (76), వికెట్ కీపర్ మొహమ్మద్ రిజ్వాన్ (62), సల్మాన్ అఘా (52) బాధ్యతాయుతమైన అర్ధ సెంచరీలు చేశారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి రిజ్వాన్, సల్మాన్ అఘా క్రీజ్‌లో ఉన్నారు. పాక్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ (2), సౌద్ షకీల్ (0) పూర్తిగా నిరుత్సాహపరచగా.. బాబర్ ఆజమ్ (23) మంచి ఆరంభం లభించినా భారీ స్కోర్‌గా మలచలేకపోయాడు. సౌతాఫ్రికా బౌలర్లలో సెనురన్ ముత్తుసామి 2, రబాడ, ప్రెనెలన్ సుబ్రాయన్, సైమన్ హార్మర్ తలో వికెట్ తీశారు.





## కాటాలన్ మూవీ.. పవర్‌ఫుల్ లుక్‌లో హీరో

అంటోని వర్గీస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ "కాటాలన్". క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఇందులో హీరో మాస్ అవతార్‌లో కనిపిస్తున్నాడు. మంటల చుట్టూ సిగరెట్‌తో, కళ్లలో జ్వాలలతో కనిపిస్తున్న అతని లుక్ అదిరిపోయింది. రక్తంతో తడిసిన ముఖం, చేతులు యాక్షన్ ఇన్‌టెన్సిటీని సూచిస్తున్నాయి. పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ "మార్కో" తర్వాత, క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న సినిమా కావడంతో కాటాలన్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్లుగానే పాన్-ఇండియా కాన్సెప్ట్‌గా భారీ స్థాయిలో నిర్మిస్తునారు. పాల్ జార్జ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. థాయ్‌లాండ్ యాక్షన్ సన్నివేశాలను ప్రపంచ ప్రఖ్యాత ఒంగ్-బాక్ సిరీస్ యాక్షన్ డైరెక్టర్ కెచా ఖాంఫక్డీ తన టీమ్‌తో కలిసి రూపొందించారు. అదే సిరీస్‌లో నటించిన పాంగ్ కూడా ఈ సినిమాలో కనిపించనుంది. ఈ మూవీకి అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. కాటాలన్ లో తెలుగు నటుడు సునీల్, కబీర్ దుహాన్ సింగ్, రాపర్ బేబీ జీన్, రాజ్ తిరందాసు (పుష్ప ఫేమ్), బాలీవుడ్ నటుడు పార్థ్ తివారి (కిల్ ఫేమ్), అలాగే మలయాళ సినీ నటులు జగదీష్, సిద్ధిక్, వ్లాగర్-సింగర్ హనాన్ షా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కథ, స్క్రీన్‌ప్లేలను జోబీ వర్గీస్, పాల్ జార్జ్, జెరో జేకబ్ సంయుక్తంగా రాశారు. ఈ మూవీ మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

## అదిపోయే లుక్‌లో జాన్వీ!


అందాల ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ తాజాగా పింక్ లెహెంగాలో తన అందాలతో గత్తర లేపుతుంది. తన అందాన్ని చున్నీ చాటున దాచి, కొంటె చూపుతో, ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి. బాలీవుడ్ చిన్నది అతిలోక సుందరి గారాల పట్టీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన అందంతో ఎంతో మంది మదిని దోచుకున్న ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన క్యూట్ అండ్ బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తుంటుంది. జాన్వీ కపూర్ ధడక్ సినిమాతో హీరోయిన్‌గా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఈ మూవీతో ఈ అమ్మడుకు మంచి క్రేజ్ రావడంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. తక్కువ సమయంలోనే క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు సంపాదించుకుంది. ఇక జాన్వీ కపూర్ జూనియర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాలో నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీతో ఈ బ్యూటీ తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీతో తెలుగులో మొదటి బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది. ఇక సినిమా తర్వాత జాన్వీకి లక్కు కలిసి వచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే, ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ క్యూ కట్టడంతో, ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. టాలీవుడ్ టు బాలీవుడ్ వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ జోష్‌లో ఉంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ సరసన ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా లేత గులాబీ రంగు లెహెంగాలో తన అంద చందాలతో మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో పోస్ట్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## వేణు యెల్దండి 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ నుండి నితిన్ ఔట్.. మరో హీరోతో హిట్ కొట్టే ప్లాన్..!



డైరెక్టర్‌గా వేణు యెల్దండికి భారీ పేరు తీసుకొచ్చిన చిత్రం బలగం. ఆ సూపర్ హిట్ మూవీ తర్వాత ఆయన తెరకెక్కించబోయే కొత్త సినిమా 'ఎల్లమ్మ' పై గత కొంత కాలంగా టాలీవుడ్‌లో భారీ క్రేజ్ నెలకొంది. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ అధికారికంగా సెట్స్‌పైకి వెళ్లకపోవడం, హీరోయిన్, హీరో ఎంపికపై ఊహాగానాలు చక్కర్లు కొట్టడం మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మించనున్నారు. మొదట్లో 'ఎల్లమ్మ' సినిమాలో యంగ్ హీరో నితిన్ హీరోగా నటించనున్నారని ప్రచారం జరిగింది. దిల్ రాజు స్వయంగా ఒక కార్యక్రమంలో ఇది వెల్లడించారు. అంతేకాదు, నితిన్ నటించిన 'తమ్ముడు' సినిమా రిలీజ్ అయిన తర్వాతే ఈ ప్రాజెక్ట్ మొదలవుతుందని ప్రకటించారు. అయితే ఇటీవల నితిన్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి. దీంతో 'ఎల్లమ్మ' లో హీరోగా మరొకరిని తీసుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని టాక్.

నితిన్ స్థానంలో మొదటగా శర్వానంద్ పేరు వినిపించింది. కథ వినిపించగా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని కూడా ప్రచారం జరిగింది. కానీ తాజాగా సోషల్ మీడియాలో కొత్త పేరు హల్‌చల్ చేస్తోంది. అది ఎవరో కాదు ఇటీవల 'కిష్కింధపురి' సినిమాతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఇప్పటికే నిర్మాతలు బెల్లంకొండతో చర్చలు జరుపుతున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ బెల్లంకొండ కాంపౌండ్ లోకి వెళ్లిందన్న వార్తలు వైరల్‌గా మారాయి. మేకర్స్ త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్టు కూడా సమాచారం. వేణు యెల్దండికి దిల్ రాజు బలమైన సపోర్ట్ అందిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్‌ను శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై తెరకెక్కించనున్నారని సమాచారం. అన్నీ అనుకున్నట్లే జరిగితే, వచ్చే కొన్ని వారాల్లోనే ఎల్లమ్మ మూవీకి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం బెల్లంకొండ సాయి శ్రీనివాస్, 'టైసన్ నాయుడు' అనే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. డిసెంబర్‌లో ఈ సినిమా విడుదలకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే 'కిష్కింధపురి' హిట్ తర్వాత ఆయనకి మళ్లీ క్రేజ్ పెరిగింది. ఇప్పుడు 'ఎల్లమ్మ' లాంటి ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమాలో ఆయన భాగం కావడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయింది. మొత్తానికి 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ ఎవరితో సెట్స్‌పైకి వెళ్తుందనేది అధికారిక ప్రకటన వచ్చేంతవరకూ వేచి చూడక తప్పదు



## మ్ చరణ్ పెద్ది.. డేరింగ్ సీన్ లీక్!

మెగా హీరో రామ్ చరణ్ నటిస్తోన్న స్పోర్ట్స్ డ్రామా పెద్ది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రంపై మెగా ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం చెర్రీ సరసన బాలీవుడ్ భామ, దేవర బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా మెప్పించనుంది. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పుణెలో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ఓ బ్యూటీఫుల్ సాంగ్‌ను తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సాంగ్ షూటింగ్‌కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పర్వత ప్రాంతంలో రామ్ చరణ్ స్టెప్పులు వేస్తోన్న వీడియో సోషల్ మీడియాలో లీక్ అయింది. చెర్రీ ఓ రాయిపై నిలబడి డ్యాన్స్ చేయడంపై డేరింగ్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. రామ్ చరణ్ డేరింగ్ డ్యాన్స్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అయితే సాంగ్ షూట్ సీన్ లీక్ కావడం టాలీవుడ్‌లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ పాటకు ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తుండగా.. జానీ మాస్టర్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ పాట విజువల్ ట్రీట్‌గా ఉంటుందని చిత్రబృందం పేర్కొన్న సంగతి తెలిసిందే. అందుకే పర్వత ప్రాంతాల్లోనే షూటింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు 60 శాతం షూటింగ్ పూర్తయిన ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది.

## సిద్ధు జొన్నలగడ్డ తెలుసు కదా ట్రైలర్.. రిలీజ్‌లో ట్విస్ట్!

టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం తెలుసు కదా ఈ సినిమాతో కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. ఈ మూవీలో రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం దీపావళి కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు మేకర్స్. ఈ నేపథ్యంలోనే ట్రైలర్ రిలీజ్ చేసేందుకు రెడీ అయిపోయారు. ఈనెల 12 వైజాగ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. కానీ ఊహించని విధంగా ట్రైలర్ రిలీజ్ తేదీపై బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. ఈ రోజు ట్రైలర్ రిలీజ్ చేయడం లేదని పోస్టర్ ద్వారా వెల్లడించారు. అక్టోబర్ 13న ఉదయం 11 గంటల 34 నిమిషాలకు ట్రైలర్ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో సిద్ధు ఫ్యాన్స్ కాస్తా డిస్సాపాయింట్ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రం ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com